## జలశక్తి అభియాన్'ను పకడ్బందీగా అమలు చేయాలి



2లో

స్నేహ దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 28 ,జులై 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# ప్రజలు అధైర్య పడవద్దు

ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుంది...

భద్రాచలంలో ముంపు ప్రాంతాలలో పర్యటించిన మంత్రి తుమ్మల...



2లో

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్): భద్రాద్రి ఏజెన్సీలో గోదావరి వరదల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ప్రజలు అధర్య పడవద్దని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజలకు భరోసా కల్పించారు.. శనివారం భద్రాచలంలో పర్యటించి న మంత్రి గోదావరి ముంపు లోతట్టు ప్రాంతాలను నూతనంగా నిర్మిస్తున్న కరకట్టను ఆయన పరిశీలించినారు. కరకట్ట నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలని నాసిరకం పనులు తో నిర్మాణం చేపట్టినట్లు తెలిస్తే సంబంధిత అధికారుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు.. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో గోదావరి వరదల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వరద పరిస్థితులను అధికారులను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోదావరి వరదల సమయంలో సరైన కరకట్ట లేకపోవడం వలన భద్రాచలం పట్టణం, గ్రామాలు ముంపునకు గురి అవుతున్నాయని, ప్రజలు ఎన్నోమార్లు విన్నవించుకున్నారని, వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాచలం పర్యటనకు వచ్చినప్పుడు ఆయన దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, గోదావరి ...

విద్యార్థుల జుట్టు కత్తిరించిన

## ఉపాధ్యాయురాలు



2లో

20మంది విద్యార్థులజుట్టు కత్తిరించిన పంతులమ్మ

టీచర్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన

## సీతారామ ప్రాజెక్టు త్వరతగతిన పూర్తి చేయాలి మంత్రి తుమ్మల



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సూర్య బ్యూరో/ఏన్కూరు మేజర్ న్యూస్: సీతారామ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. శనివారం హిమామ్ నగర్ , రేపల్లెవాడ గ్రామాల మధ్య జరుగుతున్న కాల్వ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కాలువ పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.




2లో

సూర్య ప్రతినిధి ఖమ్మం: శనివారం ఉదయం 6:45సమయంలో ఖమ్మం పాత బస్టాండ్ వద్ద తన బ్యాగు పోయిందని అందులో తన స్టడీ సర్టిఫికెట్స్ ఉన్నాయని ఓకాలేజీ విద్యార్థిని డయల్ 100 కి కాల్ చేయగా ఖమ్మం వన్ టౌన్ బ్లూ కోట్ సిబ్బందిసిబ్బంది అయిన డి రవి కుమార్ పిసి:2387, ఆర్ శ్రీధర్ పిసి:2456 తక్షణమే స్పందించి బస్టాండ్ లో ఉన్న సీసీటీవీ ఫుటేజ్ పరిశిలించి 08:15 నిమిషాలకి అట్టి బ్యాగ్ ని ఆ విద్యార్థినికి అప్పగించారు.

## గంటల వ్యవధిలో బ్యాగ్ రికవరీ

## విద్యార్థుల జుట్టు కత్తిరించిన ఉపాధ్యాయురాలు





**కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(జులై27):**
విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయిరాలికి ఆ విద్యార్థుల ప్రవర్తన పై కోపం వచ్చింది .హోమ్ వర్క్ చేయట్లేదని ,జుట్టుపెంచుకుని స్కూల్ కి వస్తున్నారని, చెప్పినపని చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ,ఎన్నిసార్లు చెప్పిన కటింగ్ చేపించుకోకుండా వస్తున్నారని కోపంతో ఆ విద్యార్థులకు తానే బార్బర్ అవతారం ఎత్తి కత్తెరతో జుట్టు కత్తిరించిన సంఘటన కల్లూరు మండలం పెరువంచ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పెరువంచ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు శనివారం ఉదయం స్కూల్లో సుమారు 20మంది విద్యార్థులకు జుట్టు కత్తిరించి తలంతా గాట్లు గాట్లుగా పెట్టి పైశాసిక ఆనందం పొందింది. తలంతా గాట్లు పెట్టుకుని ఇంటికెళ్లిన విద్యార్థుల చూచిన తల్లిదండ్రులు విస్మయానికి గురైనారు. విషయం తెలిసున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని ఆందోళన చేశారు. విద్యార్థులకు పెనుగోరుకుడు కటింగ్ చేసిన ఉపాధ్యాయిరాలిని నిలదీశారు. అవమాన భారంతో ఏమైనా చేసుకుంటే ఎవరు బాధ్యులని ఆ టీచర్ అలా చేస్తుంటే మిగతా ఉపాధ్యాయులు ఏంచేస్తున్నారని ఆందోళన చేపట్టారు.

**టీచర్ వివరణ**

పేరెంట్స్ మీటింగ్ లో ఎన్నిసార్లు చెప్పిన కటింగ్ చేయించుకోకుండా వస్తున్నారని హోంవర్క్ చేయట్లేదని అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని క్రమశిక్షణ లేకుండా ఉంటున్నారని అందుకే జుట్టు కత్తిరించవలసి వచ్చిందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టడం వల్ల చేసిన తప్పు తెలుసుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పారు.

**ప్రధానోపాధ్యాయులు వివరణ కోరగా**

ఆ సమయంలో తాను సెవెంత్ క్లాస్ విద్యార్థులకు క్లాస్ చెప్తున్నాను అని క్లాస్ అయిపోయిన తర్వాత బయటికి వస్తే విషయం తెలిసిందని సంబంధిత ఉపాధ్యాయురాలు విద్యార్థులకు అలా కటింగ్ చేయడం తప్పేనని,ఈ విషయం పై అధికారుల దృష్టి తీసుకెళ్తానని చెప్పారు.

**అవమానానికి గురైన విద్యార్థులు మీడియాతో మాట్లాడుతూ....**

దేవుడికి మొక్కు ఉందని చెప్పినా వినకుండా తలంతగాట్లుగాట్లుగా కత్తిరించారని కావాలనే మా జుట్టు కత్తిరించారని ప్రధాన ఉపాధ్యాయులు వారికి జుట్టు కత్తిరించిన విషయం తెలిపితే క్యాప్ పెట్టుకుంటే కవర్ అవుతుందని అన్నారని తెలిపారు.

**ఎంఈఓ వివరణ కోరగా....**

విద్యార్థుల జుట్టుకత్తిరించిన విషయం తన దృష్టికి రాలేదని అందుబాటులో లేనని ,తన దృష్టికి వస్తే ఈ విషయంపై,ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటానని తెలిపారు.



# జలశక్తి అభియాన్'ను పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్):**
భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా చేపడుతున్న జలశక్తి అభియాన్ కార్యక్రమాన్ని 'క్యాచ్ ద రైన్, వేర్ ఇట్ ఫాల్స్, వెన్ ఇట్ ఫాల్స్'ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జలశక్తి అభియాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో క్యాచ్ థ రైన్ వెన్ ఇట్ ఫాల్స్ అంశం పై కేంద్రం ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం తీసుకోవాల్సిన చర్యల పై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జల్ శక్తి అభియాన్ అనేది దేశంలో నీటి భద్రత, నీటి సంరక్షణను నిర్ధారించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రధాన కార్యక్రమం. నీటి సంరక్షణ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం, నీటి సేకరణను ప్రోత్సహించడం, నీటి నిల్వ, పంపిణీ కోసం మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. జిల్లాలో ఉన్న నీటి వనరుల ట్యాంకుల సరిహద్దులో ఎలాంటి ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో సామూహిక ఇంకుడు గుంతలు నిర్మాణం, వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం, అటవీ పునరుద్ధరణ వంటివి చేపట్టాలని తెలిపారు. జిల్లాలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి జలశక్తి అభియాన్ క్యాచ్ థ రైన్ క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. వర్షపు నీరు వృధా కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన పెంచాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ



కార్యక్రమాలు అమలు చెయ్యాలని తెలిపారు. జల శక్తి అభియాన్ లో భాగంగా చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ చర్యలు, వాటర్ షెడ్ల అభివృద్ధి, అడవుల పెంపకం, నీటి మేనేజ్మెంట్ చర్యలు విస్తృతంగా చేపట్టాలని అన్నారు. మహిళా సంఘాలు, ప్రజలను భాగస్వామ్యం చెయ్యాలని, గ్రామసభల ద్వారా గ్రామాలలో నీటి సంరక్షణ పనులను గుర్తించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కిష్ట గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కే చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విద్యా చందన, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, నీటి పారుదుల శాఖ ఈ ఈ అర్జున్ రావు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్ రవి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, పాల్వంచ ఇల్లందు మణుగూరు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అధైర్య పడవద్దు

మొదటిపేజీ తరువాయి

వరదలు భద్రాచలం పట్టణంలోకి రాకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడంతో కూనవరం రోడ్డులో యుద్ధ ప్రాతిపదికన కరకట్ట నిర్మాణం చేపడుతున్నామని, ప్రస్తుతానికి తెలంగాణ ఆంధ్ర సరిహద్దు రోడ్డును మూసివేయడం జరిగిందని వచ్చే సంవత్సరానికి పూర్తిస్థాయిలో కరకట్ట నిర్మాణం పూర్తి చేస్తామని, ప్రస్తుతం 30 గ్రామాలకు లక్ష్మీపురం ద్వారా రోడ్డును పునర్ద రిస్తున్నామని, జిల్లా కలెక్టర్ జితేస్ వి పాటిల్ దగ్గరుండి అన్ని పనులు చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఐదు గ్రామపంచాయతీలు ఆంధ్రాలోకి వెళ్లిపోయినాయని, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రత్యేక సమావేశమై ఆ ఐదు గ్రామాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలుపుతామని అన్నారు. ప్రస్తుతం గోదావరి వరద 53 అడుగులు దాటి మూడో ప్రమాద హెచ్చరిక నడుస్తున్నదని, చుక్క నీరు భద్రాచలం పట్టణంలోకి రాకుండా అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రస్తుతం వరద నీరే కాకుండా వర్షపు నీరు కూడా కాలనీలలోకి వెళ్లకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గోదావరి వరదల వలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తం అన్ని మండలాలలో ముంపు మండలాలలో కరెంటు సమస్య రాకుండా చర్యలు తీసుకున్నామని, వరదలకు రోడ్లు కట్ కాకుండ మండలాలలోని అప్రోచ్ రోడ్లను వరదల సమయంలో మూసివేసి వరదలు తగ్గగానే మరల





రాకపోకలు సాగించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, వరదల వలన రైతుల పంట పొలాలలో నీరు ప్రవేశించకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని, రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువులు ,యూరియా, డిఏపి ,విత్తనాలు అందించడానికి సిద్ధంగా ఉంచామని, వైద్యశాఖ పరంగా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకున్నామని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు పట్ల తగు జాగ్రత్తలు తీసుకున్నామని, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలలో వైద్యుల అందుబాటులో ఉండి ప్రజారాజ్యాన్ని కాపాడాలని మంత్రి సంబంధిత వైద్యాధికారులకు ఆదేశించారు... చర్యలు తీసుకున్నామని, ప్రజలకు వైరల్ ఫీవర్స్ గాని, విష జ్వరాలు గానీ ప్రబలకుండ వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరికి పరీక్షలు జరిపి సరిపడ మందులు అందజేయాలని, సివిల్ సప్లై ద్వారా పునరావాస కేంద్రాలకే కాక వరద ముంపు 07 మండలాలకు అడ్వాన్సుగా 4వేల క్వింటాళ్ల బఫర్ స్టాక్ సిద్ధం చేశామని, పునరావాస కేంద్రాల్లో ఉన్న వరద బాధితులకు ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళల ద్వారా మంచి ఆహారాన్ని సరఫరా చేస్తున్నామని తెలిపారు.. పంచాయతీరాజ్ రోడ్లు స్కూల్ భవనాలు , ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఆ శాఖలకు సంబంధించిన అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. వరద అనేది చెప్పి రాదని ఏ సమయం కైనా వరద పెరగవచ్చనే ఆలోచన మనసులో అనుకొని ఆ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని, ఏ సంఘటన జరిగినా వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకొని రావాలని, ప్రాణ

## సీతారామ ప్రాజెక్టు త్వరతగతిన పూర్తి చేయాలి

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మొదటిపేజీ తరువాయి

సీతారామ ప్రాజెక్టు లింకు కెనాల్ పూర్తయితే సాగునీరు, తాగునీరు అందుతాయని తెలిపారు. కెనాల్లో భూములు కోల్పోయిన రైతులకు





ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని తెలిపారు. రాత్రింబవళ్లు సైతం పనులను కొనసాగించాలని మంత్రి కోరారు. సీతారామ లింక్ కెనాల్ పై బ్రిడ్జిలు, కల్వతులు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మేడ ధర్మారావు, వాసిరెడ్డి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీబీపీ జవాన్ కుటుంబానికి ఆర్థిక సాయం..

## –అమరజవాన్‌కు నివాళ్లు అర్పిస్తున్న తోటి అధికారులు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై 27)ఇండోటిబెట్ బోర్డర్ పోలీస్ కి చెందిన తేజావత్ బాలజీ ఇటివల అనారోగ్యంతో మృతి చెందాడు.అయన కుటుంబానికి ఐటీబీపీ 2007 బ్యాచ్ మరియు తెలుగు మిత్రులు కలిసి రూ. 1.20 లక్షలను శనివారం అందజేశారు. ఆర్థికసాయాన్ని ఐటీబీఐ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ హలవత్ నాగేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్, కారేపల్లి ఎస్సై ఎన్. రాజారాం చేతుల మీదుగా జవాన్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం భాగ్యనగం తండాకు చెందిన తేజవత్ బాలాజీ ఐటీబీపీ జవాన్ గా 2007 నుండి ఫోర్సులో 17 ఏండ్లు దేశంలోని అతి కఠినమైన ఇండియా, చైనా సరిహద్దులో దేశానికి సేవలు అందించారు.ఈనెల 19 వ తేదీన అనారోగ్యం మృతి చెందారు. ఆయన కుటుంబానికి మేమున్నామంటూ ఐటీబీపీ 2007 బ్యాచ్ అక్కడి తెలుగు మిత్రులు మనో ధైర్యాన్ని



కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐటీబీపీ జవాన్లు కిషన్, సతీష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు రీడిజైన్‌తో నీళ్లు తరలించే ఎత్తుగడ ...

## –గ్యారంటీల అమలుపై పోరాటం – మాస్ లైన్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై 27)సీతారామ ప్రాజెక్టు డీపీఆర్ నివేదిక ప్రకారం రోళ్లపాడు నుండి కారేపల్లి, డోర్నకల్,బయ్యారం,గార్ల మండలాల మీదుగా పాలేరుకు సాగునీరు అందించేందుకు చేసిన డిజైన్ ను విస్మరించి ఏజన్సీకి తీరని అన్యాయం చేస్తున్నారని సీపీఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యవిమర్శించారు. శనివారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016లో రూ.13వేల కోట్లతో ప్రారంభించిన సీతారామప్రాజెక్టును రోళ్లపాడు లో పనులు ప్రారంభించకుండా మైదాన ప్రాంతం ద్వారా నీళ్ళని తరలించే ఏర్పాట్లతో దుర్మార్గమైందన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించిందన్నారు.ఈ ప్రాజెక్టు క్రింద పనులు మొదలు పెట్టకుండా ఏజెన్సీ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల మాటలకు చేతలకు పొంతన లేకుండా ఉందన్నారు. రైతు రుణమాఫీ ప్రతి రైతు చేస్తామని చెప్పి దానిని కుటుంబానికి తర్వాత భూమి పట్టాబుక్ ఉన్న రైతుకు పరిమితం చేయటం హామీల ఉల్లంఘన క్రిందికి వస్తుందని విమర్శించారు. రైతు భరోసా కు కొర్రీలు పెడుతూ కాలయాపన



చేస్తున్నారన్నారు. కొత్తరేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్లస్థలాలు, పెంచిన పెన్షన్ పైకం ఏనాటికి అమలు అవుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు.6 గ్యారంటీల అమలు, సీతారామ ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ అగష్టు 1న తహసీల్దార్ కార్యాలయం, 8న జిల్లా కలెక్టర్టరేట్ ముందు అందోళన చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి టి.ర%ఝ%ష్ణీ, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, నాయకులు ఎన్వీ రాకేష్, గుగులోత్ తేజ నాయక్, పులకాని సత్తిరెడ్డి, రావుల నాగేశ్వరరావు, తాటి పాపారావు, సరోజిని, అనసూర్య, వేములపల్లి వీరన్న, కొయ్యల శ్రీను, లఘుపతి, రంగ్యా పాల్గొన్నారు.

# వరిలో వెదజల్లే పద్ధతే వల్లే మేలు కలుగుతుంది

## –వైరా కె.వికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవికుమార్





**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**

వరిలో నేరుగా వెదజల్లే పద్ధతే ఎంతో మేలు కలుగుతుందని వైరా కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ కే రవి కుమార్ రైతులకు సూచించారు. శనివారం మండలంలోని రాయ మాదారం గ్రామంలో పర్యటించారు.మిరప , వరి,పత్తి చేలను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల చివరి వరకు వెదజల్లే పద్ధతిలో సాగు చేసుకోవచ్చని అన్నారు. నార్లు పోసి సుమారు 20 రోజులు అవుతున్నందున నాట్లు వేసుకోవచ్చని తెలిపారు. దమ్ముల్లో భూస్వారం ఎరువులు వేసుకోవాలని సూచించారు. పత్తిలో ప్రస్తుతం పచ్చ దోమ, తెల్ల దోమ, పెనుబంక, రసం పీల్చే పురుగులు ఉన్నందున ఇమిడా చేలోప్రిడ్, అసెతమీప్రైడ్, లేదా వేప నూనె ను పిచికారి చేసుకోవాలని అన్నారు. మిరప నారు మడులలో ప్రస్తుత వర్షాలకు వేరు కుళ్లు వచ్చే అవకాశం ఉందని, దీని నివారణకు రెడోమిల్ %ఫ్గీ% పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ నరసింహారావు, విస్తరణ అధికారి ఏ రవికుమార్, రైతులు వాంకుడోత్ రాములు, మన్నేపల్లి సత్యనారాయణ, ముక్తి లక్ష్మీనారాయణ, మంద శ్రీనివాసరావు, మన్నేపల్లి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ట్రైని కలెక్టర్

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని జన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ట్రైని కలెక్టర్ మిర్ణల్ శ్రేష్ట ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రిజిస్టర్ లను పరిశీలించారు. తరగతి గదులు తిరిగి విద్యార్థులతో మాట్లాడారు.వారిని పలు ప్రశ్నలు అడిగారు. వారి సామర్థ్యాలను పరిశీలించారు. పిల్లలతో మమేకమై పిల్లలతో బెంచీలపై కూర్చొని వారితో మాట్లాడారు. అనంతరం టాయిలెట్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. హైస్కూల్ కు ఇంకా కావాల్సిన సౌకర్యాలను అడిగారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రహరీ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు వేణు,ఉపాధ్యాయులు కట్టా శ్రీను, చక్రపాణి, శ్రీనివాసరాజు, దేవ్ సింగ్, అనురాధ పాల్గొన్నారు.

# ఘనంగా టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలి పుట్టిన రోజు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై27)టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షులురాలు ఎంపీ రేణుకచౌదరి అనుచరరాలు పగడాల మంజుల పుట్టిన రోజు వేడుకలను కారేపల్లి శనివారం ఘనంగా నిర్వహించారు.కారేపల్లిలోని పార్టీ కార్యాలయంలో అభిమానులు, పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు. అమెకువివిధ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్బంగా పగడాల మంజుల మాట్లాడుతూ తనపై అభిమానం చూపిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీలో ఏ హెూదాలో ఉన్నా కార్యకర్తలను నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో లైవ్ కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు,దారావత్ వినోద్, డేగల ఉపేందర్,పోలగాని శ్రీనివాస్, తాజుద్దీన్, వీసాల ఛాయాదేవి, గుగులోత్ పద్మామంగ్యా,వెంకటేశ్వర్లు,గుగులోత్ హర్షానాయక్, గమిడి నర్సింహరావు, సట్టు వీరభద్రం,మజీద్ పాషా,కనకం పవన్‌కళ్యాణ్,పచ్చిపాల వెంకట్,పొడుగు పెంటయ్య, బానోత్ కళ్యాణ్,బోడా రవి తదితరులు పాల్గొన్నారు.

# మధిర నూతన తహసీల్దార్‌గా రాంబాబు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



మధిర మండల నూతన తాసిల్దారుగా శనివారం రాంబాబు బాధ్యతలు చేపట్టారు. గతంలో కొనిజర్ల తాసిల్దారుగా పనిచేస్తున్న రాంబాబు జిల్లాలో బదిలీల కారణంగా నూతనంగా మధిర తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానం పలికారు.అనంతరం రాంబాబు మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాననని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేసి మండలాన్నీ అభివృద్ధిలో నడిపిస్థానన్నారు. రెవిన్యూ సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.

సూర్య

ఆదివారం 28 జూలై 2024

# డి పి ఆర్ ఓ కార్యాలయం మార్పు



**సూర్య ప్రతినిధి ఖమ్మం, జూలై 27:**
సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఖమ్మం (కలెక్టరేట్) లో నేల అంతస్తు జి 33లో నిర్వహిం చబడుచున్న జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయం, మొదటి అంతస్తు ఎఫ్ 3 గదిలోకి శనివారం మార్చబడినట్లు జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇకనుండి ఎఫ్ 3 గది నుండి జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయం నిర్వహించబడునని జిల్లా పౌ౦సంబంధాల అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఆకతాయిల అల్లరి అరికట్టండి

## – పెనుబల్లి మండల ఎస్ఎఫ్ఐ నాయకులు

## –ఎస్ఐ వెంకటేష్‌కి వినతిపత్రం అందజేత



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
ఆడపిల్లలను ఇబ్బంది పెడుతున్న పోకిరిలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వియం బంజర్ ఎస్ఐ కె. వెంకటేష్ కి వినతిపత్రం అందజేశారు. కాలేజీలు, బస్ స్టాప్ ల వద్ద ఆకతాయిల ఆగడాలు మితిమీరి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ బాలికల కమిటీ నాయకులు పర్వీన్ మాట్లాడుతూ కళాశాల ముగిసిన వెంటనే కొందరు పోకిరీలు ద్విచక్ర వాహనాలపై చక్కర్లు కొడుతూ ఇవ్ టీజింగ్ కి పాల్పడుతున్నారని అన్నారు. విద్యా సంస్థలు విడిచిపెట్టినప్పుడు నడిచి వెళుతున్న ఆడపిల్లల సమీపంలో ఆకాతాయిలు వేగంగా ద్విచక్ర వాహనాలు నడుపుతూ ఆడపిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. అలాగే బస్ స్టాప్ వద్ద బస్సు లు ఎక్కే సమయంలో వాళ్ళ అల్లరి బాగా పెరిగిందని ఆడపిల్లలకు ఇబ్బందిగా కరంగా మారిందని అన్నారు. ఆకతాయిల వికృత చేష్టలపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ఎస్సై కె. వెంకటేష్ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు, మండల కార్యదర్శి జగదీష్, గర్ల్స్ నాయకులు సుమతి, స్నేహ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
కలుపు మందు తాగి ఆత్మ హత్యయత్నానికి పాల్పడిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామం బీసీ కాల నీకి చెందిన అజ్మీర శివ అనే వ్యక్తి పెనుబల్లి గ్రామ శివా రులోని మామిడి తోటలో కలు పు ముందు తాగి ఆత్మహ త్యాయ త్నానికి పాల్పడ్డాడు. కలుపు మందు తాగిన అనంతరం సభ్యులకు చరవాణి ద్వారా కలుపు మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్ప డ్డానని తెలియజేసాడని సభ్యులు తెలిపారు. ఫోటోలు సభ్యులు ఘట నస్థలికి చేరుకుని హుటాహుటిన పెనుబల్లి ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. కుటుంబ కలహాలతో ఆత్మహత్యానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు, స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# స్వయం శుభ్రత పాటించండి..

## – చిన్న చిన్న జాగ్రత్తలతో ప్రాణాంతక వ్యాధులు నివారణ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
ఇంటి ఆవరణం, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా స్వయం శుభ్రత పాటించాలని ఎంపీడీవో అన్నపూర్ణ, వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. పెనుబల్లి మండలం అడవి మల్లెల గ్రామంలో పెనుబల్లి ఎంపీడీవో అన్నపూర్ణ ఆధ్వర్యలో వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది, పంచాయితి సిబ్బంది సంయుక్తంగా పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. మురికి నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో అవసరమైన ఆయిల్ బాల్స్ వేయించారు. పెనుబల్లి మండల పరిధిలో గ్రామాలలో వైద్య సిబ్బంది బృందాలుగా హెల్త్ క్యాంపులు, ఇంటింటి సర్వే, నీటి నిల్వలు తొలగించడం చేయడం జరుగుతుందని తెలిపారు. జ్వర పీడితులకు అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా ప్లేట్లెట్ కౌంట్ పరీక్ష ఆరోగ్య కేంద్రంలోని అందుబాటులో ఉన్నదని బాధితులు రక్తపరీక్షల కొరకు ప్రైవేటు రక్త పరీక్ష కేంద్రాలకు వెళ్ళవలసిన అవసరం లేదని తెలిపారు. అవసరమైన అన్ని రకాల రక్త పరీక్షలకు ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని వర్షాలు కురుస్తుండడం వలన సీజనల్ గా సంక్రమించే వ్యాధులు దోమల ద్వారా ఈగల ద్వారా ప్రభలే అవకాశం ఉన్నదని తెలియజేశారు. చిన్నచిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా కాపాడు కోవచ్చని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో దోమలు, ఈగల ఉధృతి వలన ప్రాణాంతకమైన వ్యాధులు డెంగ్యూ, మలేరియా ఆహార కలుషితం, నీటి కలుషితం వలన టైఫాయిడ్, తీవ్రమైన విరోచనాలు వచ్చే అవకాశం ఉందని ముందస్తు జాగ్రత్తలు ద్వారా ప్రాణాంతక వ్యాధి డెంగ్యూను నివారించవచ్చని వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు, నిర్మల కుమారి, పంచాయతీ సెక్రెటరీ మహేష్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం





**కల్లూరు ,సూర్య మేజర్ న్యూస్(జులై27)**
మండల పరిధిలో కొర్లగూడెం గ్రామ కార్యదర్శిగా ఆరు సంవత్సరాల పైబడి కార్యదర్శిగా విధులు నిర్వహించిన శ్రీనివాసరావు బదిలీపై వెళ్లడంతో మాజీ సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. శనివారం రైతు వేదికలో బైరెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం మాజీ సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో చంద్రశేఖర్ హాజరై గత కొంతకాలంగా ఆయన చేసిన సేవలను స్మరించుకొని అభినందించారు. వచ్చిన నూతన కార్యదర్శి రాంప్రసాద్ కూడా గ్రామంలో ప్రజల చేత ఇదేవిధంగా మనలను పొంది గుర్తింపు తేవాలని కోరారు. మాజీ సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా కొర్ల గూడెం గ్రామంలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు సేవలు ఎనలేనివని ఆయన అభివర్ణించారు. కరోనా సమయంలో ఆయన చేసిన సేవలు అద్భుతమని వివరించారు. సిబ్బందితోనూ, సర్పంచి తోను అన్ని విధాలుగా సహాయ సహకారాలు తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మంచి అధికారి అని పేర్కొన్నారు. మారుమూల గ్రామం అయిన కొర్లగూడెంను ఉత్తమ పంచాయతీగా ఎన్నిక కావడం లోనూ రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తీసుకువచ్చే విధంగా చేసిన ఆయన కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు హాజరై శ్రీనివాస్ చేసిన సేవలు ఎప్పుడు మర్చిపోలేని విధంగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసు ను శాలువతో, పూలమాలలుతోను ఘనంగా సత్కరించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సురేష్ బాబు, మాజీ ఉపసర్పంచ్ చిత్తలూరి నాగేశ్వరరావు, సొసైటీ వైస్ చైర్మన్ పాపర్తి సిద్దు కృష్ణ, మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఐకెపి ఏపిఎం వెంకట రామారావు, సహాయ వ్యవసాయ అధికారిని అనూష, ఉపాధి హామీ జేఈ పుల్లారావు, నాయకులు చాట్ల సునీల్, కోట సత్యం, ఫీల్డ్ అసిస్టెంట్ చాట్ల సుధాకర్, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రిటైర్డ్ అధికారులు పాల్గొన్నారు.

**వైకుంఠ రథం జిపి కి అప్పగింత**

కొర్ల గూడెం గ్రామంలో అన్ని వర్గాలలోను ఎవరైనా చనిపోయినప్పుడు వారిని తీసుకువెళ్లేందుకు ప్రముఖ వైద్యులు మానవతావాది సురపురెడ్డి సీతారామిరెడ్డి వారి తల్లిదండ్రులు సూరపరెడ్డి వెంకయ్య, సురపరెడ్డి సీతారావమ్మ జ్ఞాపకార్థంగా సుమారు నాలుగు లక్షల రూపాయల విలువ కలిగిన వైకుంట రథమును ఎంపీడీవో చంద్రశేఖర్ సమక్షంలో గ్రామ పంచాయతీకి అప్పగించారు. ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో గ్రామ ప్రజలకు అందుబాటులో వైకుంఠ రథం అందించడం గొప్ప విషయమని బహుకరించిన దాతలను ఎంపీడీవో అభినందించారు.

# ఏపీజే అబ్దుల్ కలాంకు ఘననివాళి

## –మధిర ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులతో కలిసి శ్రమదానం చేసిన టౌన్ ఎస్ఐ సంధ్య





**మధిర,సూర్య మేయర్ న్యూస్:**
అధికారం సమాజశ్రేయస్సుకు వెచ్చించాలనే రాజ్యాంగ స్ఫూర్తికి ఏపీజే అబ్దుల్ కలాం ప్రాణం పోశారని మధిర టౌన్ ఎస్ఐ సంధ్య అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు అబ్దుల్ కలాం వర్ధంతి వేడుక౯లకు టౌన్ ఎస్ఐ సంధ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండోసారి రాష్ట్రపతి అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించిన గొప్ప వ్యక్తి కలాం అని తెలిపారు. రాష్ట్రపతిగా తన పదవీకాలం ముగిసిన తర్వాత మరుసటి రోజు అధికారిక లాంఛనాలను దరి చేరనీయలేదన్నారు. కలలు కని, వాటిని సహకారం చేసుకోవాలని భారతవనికి దిశనిర్దేశం చేసిన మహానీయుడు కలాం అని వెల్లడించారు. కలాం వర్ధంతిని పురస్కరించుకొని కళాశాల ఆవరణవ ఖలోపెరిగిన పిచ్చి మొక్కలవిద్యార్థినీ విద్యార్థులతో కలిసి స్వయంగా శ్రమదానం చేసి కళాశాల ఆవరణాన్ని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాచలం పట్టణం గోదావరి ముంపుకు గురికాకుండ శాశ్వత పరిష్కారం చూపాలి

**-కరకట్ట ఎటపాక భూభాగంలోని స్లూయిజ్‌లు లీకు కాకుండ ఆంధ్ర అధికారులతో చర్చించాలి..**

**- వరద బాధితులకు నాణ్యమైన భోజనం తో పాటు అన్నిసౌకర్యాలు కల్పించాలి..**

**-నష్టపోయిన కుటుంబాలకు రూ 10వేలు నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే అందించాలి...**

**-సిపిఎం నాయకులు డిమాండ్**





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) -** కరకట్ట ఎటపాక భూభాగంలోని స్లూయిజులు లీకు కావడంతో, వర్షపు నీరు బ్యాక్ వాటర్ తో భద్రాచలం పట్టణంలోని ఏఎంసి కాలనీ, అశోక్ నగర్ కొత్త కాలనీలు,వరద ముంపుకు గురి కావడం తో ఆ కాలనీలా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం కొరకు సిపిఎం నాయకులు కార్యకర్తలు వరద సహాయక చర్యల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గద్దం స్వామి లు మాట్లాడుతూ గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రెండు రోజులుగా ఎడతెరిపి లేని భారీ వర్షాల కురిసిన క్రమంలో వర్షపు వరద నీటితోపాటు కరకట్ట ఎటపాక భూభాగంలోని స్లూయిజులు లీక్ అవడంతో గోదావరి వరద నీరు పట్టణంలోకి ప్రవేశించి కాలనీలు ముంపుకు గురి కావడం జరిగిందని అన్నారు. తక్షణమే జిల్లా అధికారులు ఆంధ్ర ప్రాంత అధికారులతో చర్చించి కరకట్ట ఆంధ్ర ప్రాంతం భూభాగంలోని స్లూయిజులు లీకు కాకుండ వెంటనే చర్యలు చేపట్టేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి ఫోర్ కాస్టును ప్రజలకు తెలియజేసి అప్రమత్తం చేయాలని వారు కోరారు. పునరావాస కేంద్రాలకు తరలించిన గోదావరి వరద బాధితులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ముంపుకు గురైన కుటుంబాలకు కుటుంబానికి రూ 10వేలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్ స్థానిక నాయకులు యు జ్యోతి, సత్యవతి, నరసింహారావు, సీత , గోవర్ధన ఝాన్సీ, సరోజినీ, పూర్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** వానాకాలం వచ్చే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అదే విధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి (ఎంపీడీవో) ఓడిఎఫ్ ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ వానాకాలం ఇళ్ల చుట్టుపక్కల నీళ్ళు నిలిచి దోమలు పుడతా యని, వాటి ద్వారా వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వారా నికి ఒకరోజు డ్రైడే నిర్వహించి లార్వాదశ దోమలను నిర్మూలించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఖాదర్ మియా, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశాలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వేంకటేశ్వరుని కల్యాణం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం వేంకటేశ్వరుని కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. కళ్యాణం అనంతరం స్వామివారికి వెండి పుష్పాలతో అభిషేకం చేశారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు విచ్చేసి, కలియుగ దైవాన్ని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# డిగ్రీలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానం...






**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు బాపూలే తెలంగాణ వెనుక బడిన తరగతుల ప్రభుత్వ డిగ్రీ బాలుర గురుకుల కళాశాలలో ఖాళీ సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల స్పెషల్ ఆఫీసర్ షేక్ బురాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల ఆర్సీఓ అంజలి, డిసిఓ బ్యులా రాణి ఆదేశానుసారం ప్రకటన విడుదల చేయడం జరిగిందని తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు ఉచిత వసతి, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కు, యూనిఫామ్ మొదలైన సదుపాయాలతో మెరుగైన విద్య కల్పిస్తున్నామని, కళాశాలలో బిఎస్సీ (ఎంపీసీఎస్), బీఎస్సీ (ఎంపీసీ), బీఎస్సీ (బిజెడ్సి), బీకాం (సీఎ), బీకాం (జిఈఎస్), బిఏ (హెచ్పిఎస్) కోర్సుల్లో బీసీలు 31, ఎస్సి1, ఎస్టి 6, ఓసి1, అదర్స్1, సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఎంట్రెన్స్ టెస్ట్ రాసి- రాయిని విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఈనెల 31వ తేదీలోపు అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని తిరుమల తిరుపతి దేవస్థానం సత్రంలోని డిగ్రీ కళాశాల నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఏమైనా వివరాల కోసం 9059490623, 8328498711,8500006021 నేంబర్లను సంప్రదించాలన్నారు.

# రైతులు కొత్త రుణాల కోసం రెన్యువల్ చేయించుకోండి

**- ఎస్.బి.ఐ ఇల్లందు శాఖ**





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** రైతులు కొత్త పంటల రుణాల కోసం రెన్యువల్ చేయించుకోవాలని ఇల్లందు శాఖ ఎస్బిఐ మేనేజర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సోంపేట గ్రామ పంచాయతీలోని నాయకులగూడెం గ్రామంలో అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో రైతులని ఉద్దేశించి ఎస్.బి.ఐ రీజనల్ మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు సకాలంలో రుణాలు చెల్లించి కొత్త రుణాలని పొందాలని, అలాగే రైతులు వారి ,వ్యక్తిగత ఇన్సూరెన్సును పి.యం.జె.జే.బి.వై పి.యం. ఎస్.బి.ఎట్క వ్యక్తిగత ఇన్సూరెన్సు చేయించుకొని రైతులందరూ ఇన్సూరెన్స్ పొందాలని, రైతులు వర్షాకాలంలో వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ ఇల్లందు శాఖ చీఫ్ మేనేజర్ పి. సి ప్రధాన్, ఎఫ్. ఓ బి. సురేష్, గ్రామ సర్పంచ్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**-పునారవాస కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పిఓ..**

**-వరద బాధితులకు అందించే ఆహారాన్ని పరిశీలించిన**

**- భద్రాచలం పిఓ బి రాహుల్..**



**భద్రావలం సూర్య (మేజర్ న్యూస్)-** పునరా వాస కేంద్రంలోని ముంపు కుటుంబాల ప్రజలకు నాణ్య మైన ఆహారాన్ని అందించాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. శనివారం ముంపుకు గురైన కొత్త కాలనీ, ఏఎంసీ కాలనీ, అశోక్ నగర్, ప్రజలను నన్నపనేని మోహన్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంలో ఏర్పాట్లును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పునరావాస కేంద్రంలోని కుటుంబాలకు నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్య క్యాంపులు నిర్వహిస్తూ ఆరోగ్య పరిరక్షణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని ఆదేశించారు. ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. వరద పూర్తిగా తగ్గి సాధారణ పరిస్థితి ఏర్పడే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని ప్రజలకు భరోసా కల్పించారు. పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణను పరిశీలించారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ ఈవో కు సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ బాగా చేస్తున్నారని ఈవో ని, సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమాలలో రెవెన్యూ ఆర్ ఐ నరసింహారావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక పక్షపాతి కూకట్ల శంకర్ సేవలు మరువలేనివి

## -సాయిబాబా, పోతినేని సుదర్శన్

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – కార్మిక పక్షపాతి గా సిపిఎం ఉద్యమ నాయకుడుగా కూకట్ల శంకర్ సేవలు మరువలేనివని సిఐటియు జాతీయ నాయకులు సాయి బాబా, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శనరావు, రాష్ట్ర నాయకులు పి.సోమయ్యసిపిఎం పార్టీ ఖమ్మంజిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, కొత్తగూడెం జిల్లాఅన్నవరపు కనకయ్య కాసాని ఐలయ్య పి రాజారావు మంద నరసింహారావు పి. మధు పిట్టల రవి లు అన్నారు. శనివారం నెంబర్ టు బస్తీలో జరిగిన కూకట్ల శంకర్ సంతాప సభలో సీపీఎం సిఐటీయూ జాతీయ నాయకులు ఎం సాయిబాబు, సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,రాష్ట్ర నాయకులు పీ సోమయ్య, ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య, కాసాని ఐలయ్య,సిఐటీయూ రాష్ట్ర నేతలు పీ రాజారావు, మంద నరసింహ రావు, బీ మధు,పిట్టల రవి, లు పాల్గొని మాట్లాడారు. శంకర్ చిన్న తనం నుండి పార్టీ బాధ్యతలు చేపట్టారని నదు ఎమర్జెన్సీ కాలంలో పర్స





సత్యనారాయణ, ఏలూరి లక్ష్మీనారాయణ ల కు కొరియర్ గా పని చేసిన మహనీయుడు అని అన్నారు.కార్మిక సమస్యలపై అవగాహన తో ఎత్తుగడలు వేసి పనిచేసే వారని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమం లోభూక్యా వీరభద్రం,బ్రహ్మ చారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, పాండు, జాజిరి శ్రీనివాస్, కొడిశాల రాములు,ఈర్ల రమేష్, కుంటా ఉపేందర్, మునిసిపల్ చైర్ పర్సన్ దమ్మాల పాటి వెంకటేశ్వరరావు, భద్రాద్రి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ డిందిగల రాజేందర్, సిపిఐ నాయకులు సింగు నరసింహారావు, డీ శంకర్, బంధం నాగయ్య, విద్యా వేత్త నాగిరెడ్డి, ఐఎన్ టీ యుసీ నేత వెంకటనారాయణ, అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ మన్యం మోహన్ రావు, సంధ్య, సుల్తానా, వెంకటమ్మ, మాదారపు వెంకటేశ్వర్లు, జైబున్నిస, అబ్బాస్ మరియా, హరికృష్ణ, అభిమన్యు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి వృద్ధురాలికి ఆర్థిక సాయం చేసిన అంకిరెడ్డి కృష్ణారెడ్డి



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని మూడో వార్డులో నివాసం ఉంటున్న వృద్ధురాలు చాంద్ బేగం కొన్ని రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది ఈ విషయం అనుచరుల ద్వారా తెలుసుకున్న జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి శనివారం ఆమె ఇంటికి వెళ్లి చాంద్ బేగం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమెకు బియ్యం, నిత్యవ సర సరుకులతో పాటు ఆర్థిక సాయం చేసి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... చాంద్ బేగం ఎన్నో ఏళ్లుగా ఒంటరిగా ఉంటుందని ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఇంట్లోనే ఉంటుందని దానిని దృష్టిలో పెట్టుకొని నేడు ఆమెను పరామర్శించి నిత్యవసర సరుకులతో పాటు వైద్య ఖర్చులకోసం ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కేశబోయిన నరసింహారావు, మండల సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సురేష్, నన్నక సంపత్, చలపతిరావు, అన్వర్, బడుగు శంకర్, బుంగ శ్రీను, సిహెచ్ రాములు, ఎండి పటేల్, ఆర్ వెంకటేశ్వర్లు, చిన్నబ్బాయి, మహేష్, మెకానిక్ చారి, వేముల కోటి, కే శంకర్, భోగి సైదయ్య, బడుగు చిన్న ఎల్లయ్య, నాగయ్య, బడుగు రమేష్, మల్సూరు, బడుగు గణేష్, కుక్కముడి నరేష్, పాల్గొన్నారు.

# నేడు జరిగే రాయల చంద్రశేఖర్ సంతాప సభను జయప్రదం చేయండి

## -చంద్ర అరుణ, నాయిని రాజు

ఇల్లందుటౌన్ సూర్య (మేజర్ న్యూస్). సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కేంద్ర కంట్రోల్ కమిటీ చైర్మన్, సీనియర్ నాయకులు, దివంగత నేత రాయల చంద్రశేఖర్ సంతాపసభకు ముద్రించిన ప్రచార పోస్టర్లను, స్థానిక ఎల్లన్న భవనంలో శనివారం వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, నాయిని రాజు పాల్గొని మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ విద్యార్థి దశ నుండే కుటుంబ ప్రేరణ ద్వారా ఖమ్మం,ఎస్ఆర్, బిజిఆర్, కళాశాలలో ఆనాడు జరిగిన ఎన్నికలలో సెక్రటరీగా గెలిచి విద్యార్థుల సమస్యల కోసం పోరాడారని గుర్తు చేశారు. అనంతరం రహస్య జీవితాన్ని గడుపుతూ అనేకసార్లు పోలీస్, ఎదురుకాల్పుల్లో దళాలను కాపాడుకొన్నారని, దోపిడీ లేని సమాజం కోసం తాను 50 ఏళ్లు, గా విప్లవ పార్టీలో పని చేస్తున్నాడని పార్టీ తన అవసరాలు ఎక్కడ గుర్తిస్తే మడిమ తిప్పకుండా ఖమ్మం వరంగల్ జిల్లాలతో పాటు తూర్పుగోదావరి పశ్చిమగోదావరిలో పార్టీ నిర్ణయాన్ని అమలు చేశాడని కొనియాడారు. ఈనెల 28 ఆదివారం ఖమ్మం ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగే రాయల



చంద్రశేఖర్ సంతాప సభ ను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులు ప్రజలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, యదలపల్లి సావిత్రి,ఇల్లందు, పట్టణం మండలం డివిజన్ కార్యదర్శులు, ఈసం శంకర్, రేస్ బోస్, పూనేమ్ కుమార్, షేక్ యాకుబ్ షావలి, ఎంపీటీసీ అజ్మీర బిచ్చ, కొమరారం మాజీ సర్పంచ్ ముత్తక్క పోలారం మాజీ ఉపసర్పంచ్ శ్రీరామ్ కోటయ్య, పార్టీ మాజీ కౌన్సిలర్ రేసు సరిత, పాయం వెంకన్న ,కూనూరి వీరన్న, పి ఓ డబ్ల్యు నాయకురాలు రామా గౌతమి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బేతాళ్లపాడు గ్రామంలో వైద్య శిబిరం



జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని బేతాళ్లపాడు గ్రామంలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణ లో వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. గ్రామ పంచాయతీ పరిధి బిట్టు తండా వైద్య వైద్య శిబిరంలో మొత్తం 86 మంది రోగులకు వైద్యం చేసారు. వీరిలో జ్వరంతో బాధపడుతున్న 5 గురిని గుర్తించి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేసారు. జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్ళు నొప్పులతో బాధపడుతున్న వారు అధికంగా ఉన్నా రు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని తాగేందుకు ఉపయోగించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటేశ్వర్లు,హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఏఎన్ఎం సిబ్బంది, ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలకు ఫ్యాన్లు లైట్లు వితరణ



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– గుండాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల మండల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం నాలుగు ఫ్యాన్లు, లైట్లు వితరణ చేశారు. ఈ ఫ్యాన్లు లైట్లను వాసవి క్లబ్ అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పుల్ల ఖండం ఉపేందర్, ట్రెజరర్ అనుమోలు వెంకటేశ్వర్లు స్పాన్సర్ చేశారు. అదేవిధంగా మానాల నారాయణమూర్తి ప్రభుత్వ ఆసుపత్రికి ఐదు ట్యూబ్లైట్లను అందించారు. ఆస్పత్రిలోని రోగులకు పుల్లఖండం ఉపేందర్, తేరాల రాజేశ్వరరావు బ్రెడ్ ,అరటి పండ్లను రోగులకు అందించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి మనీష్ రెడ్డి మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రికి నాలుగు ఫ్యాన్లు లైట్లు అందించడం సంతోషకరమని అభినందించారు.ఈ కార్యక్రమంలో మానాల వీరన్న, మానాల ప్రభా కర్ ,మానాల శ్రావణ్,గౌరిశెట్టి సత్యనారాయణ, గౌరిశెట్టి ప్రభాకర్, అయిత శ్రీశైలం నాగమల్లయ్య, పూజిత్, తవిడిశెట్టి నాగరాజు, రాంబాబు, తాటిపల్లి సత్యం ,తాడికొండ వీరన్న పాల్గొన్నారు.

# లింగన్న వర్ధంతి సభను జయప్రదం చేయండి



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ఈ నెల 31 న గుండాల మండలం రోళ్లగడ్డ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు,భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కార్యదర్శి, ఆది వాసి ముద్దు బిడ్డ, పూనేం లింగన్న 5వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వర్ రావు, ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2019 జూలై 31న లింగన్నను రోళ్లగడ్డ వద్ద పట్టుకొని పోలీసులు బూటకపు ఎన్కౌంటర్ చేశారని అన్నారు. లింగన్న అమరుడై ఐదు సంవత్సరాలు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇంకా ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారని అన్నారు. ఈనెల 29,30,31 తేదీలలో మూడు రోజుల పాటు లింగన్న వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా గ్రామ,గ్రామాన నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు అర్రెమ్ నరేష్ ,పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శిక రవి,ఈసం కృష్ణ, గడ్డం లాలయ్య, ఈసం మంగయ్య, బాబోత్ లాలు, మాదాల అశోక్, అర్రెమ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏటి డీవో రాధమ్మకు వినతి పత్రం

–అందజేసిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు యు.హరీష్.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–

ఇల్లందు మండల పట్టణ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో డైనింగ్ హాల్ సదుపాయం లేక విద్యార్థులు వర్షంలోనే భోజనం చేస్తున్నారని,కొన్ని హాస్టల్స్ అయితే అదే రూమ్ లో తింటూ చదువుతూ పడుకుంటున్నారని, ఎన్నేళ్లయినా అధికారులకు విన్నవించినప్పటికీ విద్యార్థుల అవస్థలను తీర్చే నాధుడే కరువయ్యాడని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు హరీష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఇల్లందు ఏ టి డి ఓ రాధమ్మను కలిసి ఆశ్రమ పాఠశాల సమస్యలపై హరీష్ వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను గుర్తించి వెంటనే డైనింగ్ హాల్ సదుపాయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య చొరవ తీసుకొని విద్యార్థులకు డైనింగ్ హాల్ సదుపాయాలపై ఎస్టిమేట్ చేసి సంబంధిత శాఖకు నివేదిక పంపించాలని , ఐటిడిఏ పిఓ ప్రత్యేక చొరవ తీసుకొని ఇల్లందు ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసి సమస్యను గుర్తించి నివారించాలని మొదటి ప్రాధాన్యతగా డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకుడు మల్లి కార్జునరావు



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –

మండల పరిధి లోని పడమటి నర్సాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కొడుమూరి మల్లికార్జునరావు ఆ పార్టీ ని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. శనివారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో మల్లికార్జునరావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దాల్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొడుమూరి శ్రీనివాసరావు,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సెక్రటరీ కొడుమూరి దయాకర్ రావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జనరల్ సెక్రటరీ,జిల్లా ఆర్యవైశ్య రాజకీయ కమిటీ చైర్మన్ కొడుమూరి కోటేశ్వరరావు, కొత్తగూడెం మాజీ వాట్ కౌన్సిలర్ కొలిపాక రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో బోనాల జాతర




లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–

స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాల ప్రాంగణంలో ఆశాఢ బోనాల జాతరలో భాగంగా పోతురాజుల వేషాధారణ శివసత్తుల పూనకాలతో పాటు బోనాలు నెత్తిన మోస్తూ సాంప్రదాయ దుస్తులలో చిన్నారులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొనియాడుతూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వై.వి.సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - సీఐ సురేష్

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–




అక్రమ రవాణా చేసే వారి పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సీఐ సురేష్ శనివారం మండల ప్రజలకు పిలుపునిచ్చారు .అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ( ఏ ఐ డి) సంస్థ ఆధ్వర్యంలో టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. మానవ అక్రమ రవాణా అనేది నానాటికి వివిధ రూపాల్లో మారుమూల గ్రామస్థాయిలో కూడా పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు ,బాలికలను ప్రధాన లక్ష్యంగా చేసుకొని వివిధ రూపాల్లో అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు.సామాజిక మాధ్యమాలలో అనగా ఫేస్ బుక్ ,ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, చాట్ రూమ్స్ తదితరాలలో మన వ్యక్తిగత వివరాలను పొందుపరచవద్దని ,అలా చేసినట్లయితే అక్రమ రవాణా దారులకు మనము ఒక అవకాశం ఇచ్చినట్లేనని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు. శ్రీనివాస్ మాట్లాడారు .పిల్లలు సత్ప్రవర్తనతో మెలిగి మంచి నడవడిక తోటి ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్లి జీవితంలో స్థిరపడాలని బోధించారు. సెల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించి ,పుస్తకాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ,వేలు కుదిరినప్పుడల్లా ఆరుబయట మైదానంలో ఆడుకుంటూ, మానసిక ప్రశాంతతను పొందాలని తెలిపారు. సెల్ ఫోన్ విరివిరిగా ఉపయోగించడం వల్ల అనేక రకమైన మానసిక శారీరక రుగ్మతలకు లోనవాల్సి వస్తుందని, చిన్న వయస్సులోనే అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటే జీవితం అంధకారం అవుతుందని తెలిపారు .యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ సోషల్ మొబలైజర్ కుటుంబరావు మాట్లాడారు .అక్రమ రవాణా విస్తరిస్తుందని ,అక్రమ రవాణా దారులు ఏ రూపంలోనైనా మనమీద దాడి చేయవచ్చు అని తెలిపారు. అక్రమ రవాణా చేయడం ద్వారా ఆడపిల్లలను ,మహిళలను వ్యభిచార వృత్తి లోకి బలవంతంగా నెట్టబడుతున్నారని ,బాల్య వివాహాలు కూడా అక్రమ రవాణాకు ఒక కారణమని తెలిపారు. బాల్య వివాహ నిరూమోలను చట్టాన్ని సమగ్రంగా అమలుపరచినప్పుడే ,ఆడపిల్లలు చదువుకొని అన్ని రంగాల్లో రాణిస్తారని ,వారిని ప్రోత్సహించాలని తెలిపారు. మానవ అక్రమ రవాణా లో మన శరీరాన్ని అవయవాలను కూడా వేరుచేసి ,అమ్ముతూ సామాన్య లేక జీవితాలతోటి ఆడుకుంటారని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో తెలియపరచాలి, లేదా డైల్ 100 నెంబర్ కు, లేదా 1098 కు ఫోన్ చేసి తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్.ఐ. వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఏఐడీ సంస్థ బాధ్యులు కుటుంబరావు, మాన్ సింగ్ విద్యార్థిని, విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఏఎస్ఐ ఉబ్బన శ్రీనివాసరావు మృతి

– విధి నిర్వహణలో ఉండగా వచ్చిన గుండెపోటు

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –



చంద్రుగొండ ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఉబ్బన శ్రీనివాసరావు (60) గుండెపోటుతో మృతి చెందారు. చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న వారి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రుగొండ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఉబ్బన శ్రీనివాసరావు శుక్రవారం అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పర్యటనలో ఆయన బందోబస్తులో ఉండగా ఉన్నట్టుండి ఒక్కసారిగా కింద పడిపోయారు. అది గమనించిన పోలీసులు వెంటనే అతన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని అభయా ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. శుక్రవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడికి భార్య విజయ్ కుమారి ఇద్దరు సంతానం ఉన్నారు. ఏఎస్ఐ మరణ వార్త తెలుసుకున్న కొత్తగూడెం డి.ఎస్.పి ఎస్కే అబ్దుల్ రెహమాన్, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం ఇంద్రసేనారెడ్డి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, ఎస్సైలు జి స్వప్న, చంద్రశేఖర రావు, చంద్రుగొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోం గార్డ్స్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. శ్రీనివాస రావు అంత్యక్రియలు వారి స్వగ్రామం కల్లూరులో నిర్వహించారు.



## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ప్రభుత్వ సెలవు గా ప్రకటించాలి

– తెలంగాణ సీఎంకు ఆదివాసి ఎమ్మెల్యేలు వినతి పత్రం అందజేత...

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–



ఆదివాసులు తమ సంప్రదాయం ప్రకారం ఏడాది కాలంలో జరుపుకునే పండుగలలో అతిపెద్ద పండుగ ఆగస్టు 9 న, జరుపుకుంటారు. ఆదివాసులు తమ సంప్రదాయముతో సంబరాలు చేసుకునే పండగ ప్రపంచ ఆదివాసి దినోత్సవం పండగ దేశంలోనే కాకుండా ప్రపంచం అంతట ఆరోజు పెద్ద పండుగ జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఆదివాసి ఎమ్మెల్యేలు మంత్రి సీతక్క ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరా వు పేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, శనివారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. గిరిజనులు పిల్ల పాపలతో ఎంతో వైభవంగా సంబరాలతో ఆదివాసి దినోత్సవం పండగను జరుపుకుంటారని, ఒక ప్రాంతానికో, జిల్లాకో, రాష్ట్రానికో, సంబంధించింది కాదని, ప్రపంచవ్యాప్తంగా ఈ పండుగ దినోత్సవాన్ని ఆదివాసులు ఎంతో ఘనంగా జరుపుకునే పండుగ ప్రపంచ ఆదివాసి దినోత్సవం పండుగ అని, ఆదివాసీలకు సంప్రదాయం నిలయంగా ఉన్న కొమ్ము కోయ నృత్యం నాట్యాలతో ఆదివాసీల విభిన్న కళారూపాలను ప్రదర్శించే సాంస్కృతిక పండుగని తెలంగాణ గిరిజనుల హృదయ ప్రాంతాలైన ఆదివాసి లకు సంప్రదాయ పండగల్లో ఇది ప్రపంచంలో అతిపెద్ద పండుగ అని లిఖితపూర్వకంగా తెలియజేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి మెమోరాండం అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో ములుగు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యేతెల్లం వెంకటరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వరావుపేటఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఈనెల 29న టేకులపల్లిలో ఉచిత బస్ పాస్ శిబిరం

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**



ఈ నెల 29న మండల కేంద్రమైన టేకులపల్లి లోని బోడు సెంటర్ సమీపంలో దివ్యాంగుల కుఉచిత బస్ పాసుల శిబిరం కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ మలగం .దేవేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడునని శనివారం శిబిరం నిర్వాహకులు.ఇసనపల్లి ,శ్యాముల్,బి. నరేందర్ కుమార్ లుతెలిపారు. టేకులపల్లి మండలంలో అర్హులైన వారికి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఉచిత బస్ పాస్ పంపిణీ చేయబడుననితెలిపారు . అర్హులైన దివ్యాంగులు సదరం ధ్రువీకరణ పత్రం జిరాక్స్ , ఆధార్ ధ్రువీకరణ పత్రం జిరాక్స్,ఒక ఫోటో,ఆన్లైన్ చార్జీ కొరకు రూ 50 లు వారి వెంట తీసుకు రాగలరని తెలిపారు. ఈ వికలాంగుల బస్సు పాస్ ద్వారా తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆర్డినరీ , ఎక్స్ ప్రెస్ ,డీలక్స్ బస్సులలో 50% చార్జీతో రాష్ట్రమంతా తిరగవచ్చునని తెలిపారు .ఈ అవకాశాన్ని టేకులపల్లి మండలంలో ఉన్న విక లాంగులు అందరూ ఉపయోగించుకోవాలని కోరారు.

# అశ్వాపురం పోలీస్ స్టేషన్ సందర్శించిన డి.ఎస్.పి.

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–**



మణుగూరు డి.ఎస్.పి వంగ రవీందర్ రెడ్డి శనివారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ పోలీస్ సందర్శించి స్టేషన్ లోని రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణను, పోలీస్ స్టేషన్లోని అన్ని గదులను పర్యవేక్షణ చేసి 5స్ ఇంప్లిమెంటేషన్ గురించి సూచనలు తెలియజేశారు. డయల్ హండ్రెడ్, విజిబుల్ పోల్సింగ్, సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు గంజాయి రవాణా, వినియోగమును అరికట్టడం, గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం మొదలైన వారిపై తగు సూచనలు తో పాటు అలాగే పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ గూడ అశోక్ రెడ్డి, ఎస్సై తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలలో ప్రజల అప్రమత్తంగా ఉండాలి సిఐ అశోక్ రెడ్డి



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–**

గోదావరి ఉధృతంగా ప్రవహించడంతో శనివారం నెల్లిపాక పంచాయతీలో పలు గ్రామాలను అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా టేకులగుట్ట, నెల్లిపాక, నెల్లిపాక బంజర్ గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి అదేవిధంగా మొండికుంట నుండి సారపాక వెళ్లే రహదారి రామచంద్రపురం కడాల బుడ్డి వద్ద రహదారి స్తంభించడంతో బాడీ కేట్స్ ఏర్పాటుచేసి పోలీస్ సిబ్బందిని పహారా ఏర్పాటు చేశారు. వరద తీవ్రతంగా ఉండడంతో గోదావరి పెరిగే అవకాశం ఉందని, దానిలో భాగంగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగాప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని, ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన తన దృష్టికి తెలియజేయాలని ఆయన సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరావు గ్రామ పెద్దలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరద బాధితులకు పునరావస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

**–గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు పాలు గుడ్లు పంపిణీ చేయాలి..**
**–ప్రతి కేంద్రం వద్ద హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలి..**
**– వరద బాధితులకు అండగా బిఆర్ఎస్ కార్యకర్తలు ఉండాలి..**
**–బి ఆర్ ఎస్ నాయకులు ఆకోజు సునీల్ కుమార్..**

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–**



భద్రాచలం వద్ద గోదావరికి వరద పెరుగుతున్న సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం పునరవాస కేంద్రాలకు తరలించిన బాధితులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు పాలు గుడ్లు, పోషకాహారం అందించాలని వరదల వల్ల నష్టపోతున్న రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని అండగా ఉండాలని బిఆర్ఎస్ మండల నాయకులు ఆకోజు సునిల్ కుమార్ అన్నారు.భద్రాచలం పట్టణంలో వరద ప్రభావిత కాలనీలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలసి వరద సహాయ చర్యలో పాల్గొని బాధితులకు అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.గత కేసీఆర్ ప్రభుత్వం వరద బాధితులకు పదివేలు రూపాయలు నష్టపరిహారం అందించిందని ఈ ఏడాది గోదావరి వరదలకు నష్టపోయిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన దానికంటే పెంచి ఎక్కువ అమౌంటు బాధితులకు అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఐనాల రామకృష్ణ ,దానియేలు ప్రదీప్,లక్ష్మణ్,బడిశా నాగరాజు, చిట్టిమల్ల అనిల్,జల్లి రామకృష్ణ,తెల్లం రాణి,యాదామని తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు జాతీయస్థాయిలో పథకాలు సాధించే విధంగా శ్రద్ధ తీసుకోవాలి

## –ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–**



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న క్రీడా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటు వారికి ఇష్టమైన క్రీడలలో తర్ఫీదు ఇచ్చి, రాష్ట్రస్థాయి కాక జాతీయస్థాయిలో పథకాలు సాధించే విధంగా సంబంధిత కోచ్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం సాయంత్రం పాల్వంచ డివిజన్లోని కిన్నెరసాని క్రీడా పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులు వారికి నచ్చిన క్రీడలకు సంబంధించిన క్రీడలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచు కోవాలని, సంబంధిత కోచులు, క్రీడల అధికారి విద్యార్థులు వారికి ఇష్టమైన క్రీడలలో పాల్గొన్నప్పుడు వారి యొక్క నైపుణ్యాలను పరిశీలించాలన్నారు. క్రీడలలో పాల్గొనే విద్యార్థులకు మెనూ ప్రకారం వారికి బలవర్ధకమైన ఆహారము ప్రతిరోజు అందించాలని అన్నారు. ఆర్చరీ విభాగంలో పిల్లలు కాస్త వెనుకబడి ఉన్నారని, వారిని కూడా ఆర్చరీ లో రాటు దేలేల సంబంధిత కోచ్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడాకారులకు పలు సూచనలు, సలహాలు ఇస్తూ ప్రతి క్రీడను సీరియస్గా తీసుకొని ఆడాలని, తప్పనిసరిగా ఈ క్రీడలలో విజయం సాధిస్తానని మనసులో పట్టుదల పెంచుకొని జాతీయస్థాయిలో పాల్గొని పథకాలు సాధించే విధంగా దృక్పథాన్ని పెంచుకోవాలని ఆయన అన్నారు. వివిధ క్రీడలకు సంబంధించిన పరికరాలు తప్పనిసరిగా అందిస్తానని ఆయన విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి గోపాలరావు, వాలీబాల్ కోచ్ వాసు, అథ్లెటిక్ కోచ్ రాంబాబు, ఆర్చరీ కోచ్ ప్రసాద్, కబడ్డీ కోచ్ కల్తీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు జి.పి.ఎఫ్ అమలు చేయాలి

**– బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్నకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు**

**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–**



విద్యుత్ సంస్థల్లో 31/8/2004 లోపు విధుల్లో చేరిన ఉద్యోగులందరికీ జిపిఎఫ్ అమలు చేయాలని ఈపిఎఫ్ టు జిపిఎఫ్ సాధన కమిటీ నాయకులు కోరారు.2004 వ సంవత్సరం లోపు విధుల్లో చేరిన విద్యుత్ ఉద్యోగుల ందరికీ జిపిఎఫ్ అమలు చేయాలని సాధన కమిటీ ఆధ్వర్యంలో మణుగూరు లోని బీటీపీఎస్ లో చీఫ్ ఇంజనీర్ భూక్యా బిచ్చన్న కు శనివారం వినతిపత్రం ఇచ్చారు. అనంతరం జరిగిన సమావేశం లో ఈపిఎఫ్ టు జిపిఎఫ్ సాధన కమిటీ నాయకులు బి.మంగీలాల్, సి. హెచ్ రాజబాబు లు ప్రసంగించారు. అన్ని ప్రభుత్వ సంస్థల్లో 2004 వ సంవత్సరం వరకు జిపిఎఫ్ అమలవుతుందని గుర్తు చేసారు. కేవలం విద్యుత్ సంస్థల్లో మాత్రమే 31,జనవరి 1999 వరకు విధుల్లో చేరిన ఉద్యోగుల వరకు జిపిఎఫ్ ను అమలు చేస్తున్నారని తెలిపారు. 2004 వ సంవత్సరాలు వరకు విధుల్లో చేరిన ఉద్యోగులందరికీ ఈ పథకం అమలు అయ్యేవరకు ఆందోళన కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి. భీమ్య కే . కోటేశ్వరరావు,పి . రవీందర్ రెడ్డి, అంబాల శ్రీనివాస్, పివి.సురేష్, వి.ప్రసాద్,యం. రాజమనోహర్, బి.సత్యనారాయణ,ఎస్కే సాదిక్, వీరస్వామి, నాగేశ్వరరావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జనక్ ప్రసాద్‌ను సన్మానించిన కొత్వాల

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–**



రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి చైర్మన్ గా నియమితులైన జనక్ ప్రసాద్ ను ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం రాత్రి కొత్తగూడెం విద్యానగర్ లోని పొంగులేటి క్యాంపు కార్యాలయానికి చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా కొత్తగూడెం వచ్చిన సందర్భంగా సన్మానసభను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కొత్వాల తోపాటు పాల్వంచకు చెందిన పలువురు ముఖ్యనాయకులు జనక్ ప్రసాద్ ను శాలువా, బొకే లతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, నాయకులు చింతా నాగరాజు, బాలినేని నాగేశ్వరరావు, వై వెంకటేశ్వర్లు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, బాదర్ల జోషి, సోములగూడెం నాగేశ్వరరావు, కొమర్రాజు విజయ్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ సెక్రెటరీనీ సత్కరించిన మాజీ కోఆప్షన్ సభ్యురాలు కరిష

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –**
కొత్తగా బాధ్యతలు తీసుకున్న సెక్రటరీ సంజీవిని మాజీ కో ఆప్షన్ సభ్యురాలు కరీష రత్నకుమారి ఆద్వర్యంలో శాలువాతో సత్కరించారు. శనివారం లక్ష్మీదేవిపల్లి మండలం శేషగిరి నగర్ పంచాయతీ లో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస రావు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సెక్రటరీని ఆహ్వానించి శేషగిరినగర్‌లో ఉన్న పలు సమస్యలను వినతి పత్రం ద్వారా తెలిపారు. ముఖ్యంగా వర్షాల కారణంగా దోమలతో అనారోగ్యం పాలు కాకుండా రోడ్ల వెంట పెరిగిన రోట్టని తీయించి బ్లీచింగ్ చల్లించాలని, సైడ్ డ్రైనేజ్, సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి కరెంటు మీటరు లేక చీకట్లో ఇబ్బందులు పడుతున్న వారందరికీ కరెంటు సౌకర్యం కల్పించాలని, అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఒక ఇంట్లో రెండు మూడు కాపురాలు చేస్తున్నటువంటి వారికి స్థలం చూపించి ఇండ్లు కట్టించి ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ పదేళ్ళ నుండి పెన్షన్లు, రేషన్‌కార్డులు రానివారికి ఇప్పించాలని, మరి ముఖ్యంగా పోస్ట్‌ఆఫీస్ నుండి ఇల్లందు అడ్డరోడ్డు వరకు ఆర్ ఎం బి, సింగరేణికి సంబంధించిన రవాణా రోడ్డు శేషగిరినగర్ సరిహద్దుల్లో పెద్ద పెద్ద




గుంటలతో స్కూల్ పిల్లలకు కూలి పని చేసుకుని వచ్చే వారికి చాలా ఇబ్బందిగా ఉంది ఈ సమస్యలన్నీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ మల్లికార్జున్, కోటయ్య, మాజీ సర్పంచ్ కిషన్, మాజీ ఉపసర్పంచ్ కని, గ్రామ పెద్దలు, రవీందర్, రాందాస్, నరేష్, కొప్పుల రమేష్, రాములు, ధర్మ, యాదగిరి బాబురావు, దేవి, మధుశీల, కృపా రేచల్, బుజ్జమ్మ, రేణిగుంట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా

## – అధికారులు, సిబ్బందిని అభినందించిన సిఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి

## – జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.బికమ్‌సింగ్

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –**
వర్షాలు విస్తారంగా కురుస్తుండటం వలన వినియోగదారులకు ఎక్కడా అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా అందిస్తున్నందుకు అధికారులను, సిబ్బందిని సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అభినందించారని జిల్లా సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.బికమ్‌సింగ్ తెలిపారు. సమస్యలు ఉన్న చోట విద్యుత్ సిబ్బంది తక్షణమే స్పందించి విద్యుత్ సరఫరా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించడంలో వారి సేవలు అందించడం జరుగుతుందని ఎస్ఈ అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉన్న వాతావరణశాఖ హెచ్చరిక నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండలని కోరారు. ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో గడచిన నాలుగు (ఏప్రియల్ నుండి జూలై) నెలల్లో 991 వంగిన విద్యుత్ స్థంబాలు, 457 వదులుగా ఉన్న 457 స్పాన్ల లైన్లు, 132 స్టీ-వైర్లు మార్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంతమంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యుత్‌శాఖకు సహకారం అందిస్తున్నారని, ఇకపై ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టి విద్యుత్ వ్యవస్థను పటిష్ట పరచి విద్యుత్







అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఇదే పనిలో భాగంగా విద్యుత్ నెట్వర్క్ లో ప్రమాదభరింతంగా ఉన్న వాటిని ముందస్తుగానే గుర్తించి సమయానుసారంగా వాటిని సరిచేసి ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. భారీ వర్షాల్లో రేయింబవళ్లు అధికారులు, సిబ్బంది ఆహర్నిశలు నిబద్ధతతో పనిచేస్తూ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామని తెలిపారు.

# ఆర్టీసీలో బ్రీతింగ్ ఎనౖెజర్ మిషన్‌ను వెంటనే మార్చాలి

## – సిఐటియు డిమాండ్.

**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) –**
ఆర్టీసీ డ్రైవర్లకు ప్రతిరోజు ఉదయం బ్రీతింగ్ అనలైజర్ ఆల్కహాల్ టెస్ట్ మిషన్‌ను వెంటనే మార్చాలని హైర్ బస్ డ్రైవర్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ దేవేందర్‌గౌడ్‌ని కోరారు. ఈ మేరకు శనివారం సిఐటియు టౌన్ కన్వీనర్ డి.వీరన్న, అద్దె బస్సుల గౌరవ అధ్యక్షులు భూక్య రమేష్‌లు మాట్లాడుతూ ప్రతిరోజు ఎటువంటి ఆల్కహాలు సేవించకపోయినా ఆల్కహాల్ టెస్టింగ్ మిషన్ తప్పుడు రిపోర్ట్ ఇవ్వడం వల్ల ఆర్టీసీలో పనిచేస్తున్న పర్మినెంట్ డ్రైవర్లకు, అద్దె బస్సు డ్రైవర్లకు డ్యూటీలు ఇవ్వకుండా సస్పెండ్ చేస్తూ వారికి పని ఇవ్వకుండా అనేక ఇబ్బందులు కలుగుంతున్నాయన్నారు. అసలు ఆల్కహాల్ అలవాటు లేని డ్రైవర్లకు సైతం ఆల్కహాల్ సేవించినట్లు పాయింట్స్ చూపెట్టడం వల్ల ఆ మిషను తప్పుడు సమాచారం వల్ల ఆర్టీసీలో పని చేస్తున్న కార్మికులందరికీ అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆ మిషన్‌ను మార్చాలని, ప్రత్యామ్నాయ మార్గాలను ప్రభుత్వ



డాక్టర్ల చేత టెస్టులు చేయించి సర్టిఫికెట్ ఇచ్చినంక డ్యూటీలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని బ్రీతింగ్ ఎనౖెజర్ మిషన్లపై ఆధారపడటం వల్ల తప్పుడు రిపోర్టులు రావడం ఫలితంగా కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఆ బ్రీతింగ్ మిషన్ మార్చాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు లిక్కీబాలరాజు, యూనియన్ నాయకులు కత్తి నరసింహారావు, సైదులు, శివ, జోజీ, సాదిక్‌పాష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికులకు జీతాలు సకాలంలో ఇవ్వాలి

## –ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలరావు

**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)**



గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ యూనియన్ (ఐఎఫ్టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదులాపురం గోపాల రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాతే పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఇటీవల కొన్ని గ్రామ పంచాయితీల్లో మే నెల వరకు జీతాలు చెల్లించారని, సాధారణ నిధులతొ కొన్ని గ్రామ పంచాయితీల్లోని కార్మికులకు జీతాలు చెల్లించారని, సాధారణ నిధులు సమకూరని చిన్న పంచాయితీల్లో జీతాల కోరకు కార్మికులు పడిగాపులు కాస్తున్నారని గోపాలరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లిస్తున్న పద్ధతిలో గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలన్నారు.పంచాయతీ కార్మికుల సమస్యలను పేడ చెవినా పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే గ్రామ పంచాయితీ కార్మికులు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పుతారని గోపాలరావు హెచ్చరించారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు రేయిన్ కోట్స్ పంపిణీ

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –**
గుండాల గ్రామ పంచాయితీ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్న వారికి మాజీ ఉప సర్పంచ్ మానాల ఉపేందర్ ఆధ్వర్యంలో



శనివారం మండల కేంద్రంలో రెయిన్ కోట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పారిశుద్ధ్య కార్మికులు వర్షాలకు తడుస్తూ పని చేయడానికి ఇబ్బంది పడుతున్నారని, గ్రామ పంచాయితీని పరిశుభ్రంగా ఉంచే పంచాయతీ కార్మికులు బాగుండాలనే ఉదేశ్యం తో వారికి రెయిన్ కోట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మానాల సతీష్,శ్రవణ్,తౌడిశెట్టి రాము, గౌరిశెట్టి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాసం బోనాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)–**



స్థానిక ప్రగతి నగర్ లోని మానస వికాస్ స్కూల్లో ఆషాడ మాసపు ప్రత్యేక బోనాలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణా రాష్ట్ర పండుగ అయినటువంటి బోనాలు పండుగను పురస్కరించుకుని స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు అమ్మవార్లు, పోతురాజు వేషధారణలో అలరించారు. స్కూల్ కరెస్పాండెంట్ గోగినేని కవిత మేడం ఆధ్వర్యంలో స్కూల్ నుండి అమ్మవారి గుడి వరకు బోనాలతో మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లారు. అమ్మవారికి బోనం సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కో కరెస్పాండెంట్ గోగినేని భార్గవ్ కుమార్ , ప్రిన్సిపల్ శ్రీవాణి, ఇతర ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చట్టాలను నిరంతరం అధ్యయనం చేయాలి

## -ఐఏఎల్ స్టడీ సర్కిల్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్




కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) - న్యాయవాదులు నిరంతరం చట్టాలను అధ్యయనం చేయాలని కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. కొత్తగూడెం ఐఎంఏ హాల్ నందు సీనియర్ న్యాయవాది వై.ఉదయ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) జిల్లాస్థాయి స్టడీ సర్కిల్‌కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత యుగంలో చట్టాలు రోజురోజుకీ మారుతున్నాయని, హైకోర్టు ,సుప్రీంకోర్టుల్లో తీర్పులు కూడా చాలా వస్తున్నాయని కనుక న్యాయవాదులు చట్టాలతోపాటు తీర్పులను కూడా నిరంతరం అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సత్వర న్యాయంకోసం న్యాయవాదులందరూ కృషి చేయాలన్నారు. లిమూడవ అదనపు మెజిస్ట్రేట్ శివానాయక్‌లి మాట్లాడుతూ కొత్తగా తీసుకువచ్చిన చట్టాలలో ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ చాలా ప్రాముఖ్యమన్నారు. గతంలో ఉన్న చట్టాలకు ఇప్పుడు ఉన్న చట్టాలకు తేడాలను న్యాయవాదులు గుర్తించాలన్నారు. సీనియర్ న్యాయవాదులు గంటా విద్యాసాగర్ రెడ్డి , కెవికె గుప్తాలు మాట్లాడుతూ నూతన చట్టాలతో సత్వర న్యాయం బదులుగా న్యాయం మరింత ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించడానికే చాలా సమయం పడుతుందని, ఈ కొత్త చట్టాలు తీసుకురావటం కారణంగా న్యాయవాదులు, పోలీస్ అధికారులు కొంత గందరగోళానికి గురై ఇంకా జాప్యం జరిగే అవకాశం ఉందన్నారు. బ్రిటీష్ పాలనలో తెచ్చిన రాజ ద్రోహం లాంటి కేసులను 120 బి సెక్షన్లను కూడా వివిధ పార్టీలు వ్యతిరేకించాయని ,ఇప్పుడు దాని స్థానంలో దేశద్రోహంగా పేరు మార్చి , శిక్షణ రెట్టింపు చేయడాన్ని ప్రజానీకం వ్యతిరేకిస్తుందన్నారు. 498 బి సెక్షన్ కింద భార్యాభర్తలు ఆవేశంలో కేసులు పెట్టుకున్నప్పుడు రాజీ పడే అవకాశం లేకపోవడం కారణంగా కుటుంబ వ్యవస్థ నాశనమై దేశమునుగడకు నష్టమన్నారు. ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోట్ల మాధవరావు, బొమ్మగాని ప్రభాకర్ లు మాట్లాడుతూ ప్రతిపక్షాన్ని సభలో ఉండనీయకుండా , న్యాయ కోవిదులను, న్యాయాధిపతులను, ప్రజలను సంప్రదించకుండా చట్టాలను మార్చటం సరి కాదన్నారు. అప్రాజాస్వామికంగా వచ్చిన ఈ చట్టాలను సవరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్‌లి మాట్లాడుతూ భారతదేశంలో 70 శాతం మంది ప్రజలకు చట్టాల మీద అవగాహన లేదన్నారు. విజ్ఞానవంతులైన వారికే చట్టాల మీద అవగాహన ఉండదన్నప్పుడు సాధారణ ప్రజలకు ఏ విధంగా అవగాహన ఉంటుందో చట్టాలు తెచ్చిన వారికే తెలియాలన్నారు. ఇప్పటికే భారత దేశవ్యాప్తంగా కొన్ని కోట్ల కేసులు కోర్టుల్లో పెండింగ్లో ఉన్నాయని ఈ నూతన చట్టాలు తీసుకువస్తే న్యాయం ఇంకా ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు. బిజెపి ఏ చట్టాలను తీసుకొచ్చిన అవి వివాదాస్పదమవుతున్నాయని, ప్రజలకు వ్యతిరేకమైన చట్టాలను తీసుకురావడానికి బిజెపి కంకణం కట్టుకున్నట్టు తెలుస్తుందన్నారు. సెక్యులర్ భావాలను రూపుమాపటానికి ఆర్ఎస్ఎస్ మతఛాందస భావాలను ప్రజల మీద రుద్దడానికి చట్టాలను తెస్తున్నారని ఆయన విమర్శించారు. ధనికులకు, టెక్నాలజీని మైంటైన్ చేయగలిగే వారికి నూతన క్రిమినల్ చట్టాలు అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా చట్టాలను అవగాహన కల్పించి అమలు చేయటానికి సాహసించాలని ఆయన ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మేము చట్టాలకు, శిక్షలకు వ్యతిరేకం కాదని, తప్పు చేసినవారికి శిక్ష పడాల్సిందేనని, కానీ అప్రజా సమీకంగా అమాయకులను శిక్షించడానికి మాత్రం వ్యతిరేకమన్నారు. ప్రజలకు అనుకూలమైన చట్టాలు తెస్తే వ్యతిరేకత రాదని, ప్రజలకు అవగాహన వచ్చేవరకు ఈ చట్టాలను రద్దుచేసి మరలా ప్రజా ఆమోదంతో ప్రజా అనుకూల కొత్త చట్టాలను తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ భానుమతి, జూనియర్ సివిల్ జడ్జ్ రామారావు, రెండవ అదనపు మెజిస్ట్రేట్ సాయిశ్రీ, పీపీలు ఆర్.విజయ్‌కుమార్, నాగిరెడ్డి, పోసాని రాధాకృష్ణమూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కీనేని సత్యనారాయణ, జిల్లా ఐ.ఎల్.ఏ. అధ్యక్షులు ఎస్.సత్యనారాయణ, న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏటిసిలుగా మారనున్న ఐటీఐలు...

## - రుద్రంపూర్ ఐటిఐలో సంబరాలు

## - కృతజ్ఞతలు తెలిపిన ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్‌నాయక్



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేయాలని తీసుకున్న నిర్ణయంలో భాగంగా ప్రస్తుతమున్న శిక్షణ కార్యక్రమాలు సైతం కొత్తరూపు సంతరించుకోనున్నాయి. రెండుమూడు దశాబ్దాల నుండి కేవలం శిక్షణ కార్యక్రమాలనే ఐటీఐల్లో కొనసాగిస్తుండగా ఇకపై ఏటీసీల్లో సరికొత్త కోర్సులు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్‌నాయక్ తెలిపారు. బడ్జెట్ ఒక్కో ఏటిసి కోసం 4.77 కోట్లను కేటాయించిన నేపథ్యంలో రుద్రంపూర్ ఐటిఐలో సంబరాలు నిర్వహించారు. బోధన సిబ్బందికి విద్యార్థులకు మిఠాయిలు తినిపించి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం లకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏటిసి లలో కొత్తగా ఆరు రకాల ట్రేడ్లను ఎంపిక చేసి వాటిని ఈ ఏడాది నుంచే ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోనుందని, జిల్లా కేంద్రంలో ఉన్న రుద్రంపూర్‌లోని ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఐటిఐ) ఇన్నాళ్లు నిధుల లేమితో సతమతం అయిందని, గత కొన్నేళ్లుగా ప్రాక్టికల్స్ చేసేందుకు అవసరమయ్యేలా మెటీరియల్‌కు నిధులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, ఇక్కడ ప్రతియేటా 564మంది విద్యనభ్యసిస్తుండగా వారందరికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తీపి కబురు చెప్పారని అజ్మీర సురేష్‌నాయక్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు మాలిక్ దీపక్, కాటి సందీప్, లావుడియా శశివర్ధన్, షేక్ మోహిన్, షేక్ సమీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలపై తగు రక్షణ చర్యల చేపట్టాలి

## -ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జన ప్రసాద్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)- సింగరేణిలో ఉన్నటువంటి పలు సమస్యల పై కొత్తగూడెంలోని హెడ్ ఆఫీస్‌లో సింగరేణి డైరెక్టర్ పా అండ్ అపరేషన్ ఎన్. ఎన్.వీ. కె.శ్రీనివాస్‌ను ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జన ప్రసాద్ కలిసి పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ఇందులో భాగంగా ఈమధ్య జరుగుతున్న వరుస ప్రమాదాలపై తగు రక్షణ చర్యల గురించి చర్చించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని, ప్రమాదాలకు బాధ్యులైన వారు ఎంత పెద్దవారినైనా ఉపేక్షించరాదని వెంటనే చర్య తీసుకోవాలని కోరారు.అదేవిధంగా కార్మిక సంక్షేమంపై దృష్టి సారించాలని తెలియజేసారు.దానిపై వారు స్పందించి తప్పకుండా రక్షణ పట్ల ఏమాత్రం అశ్రద్ధ వహించమని తగు చర్యలు తీసుకొని ఇకముందు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐఎన్టియుసి నాయకులు పి ధర్మపురి ,కే సమ్మయ్య సీనియర్వైస్ ప్రెసిడెంట్లు ,త్యాగరాజు జనరల్ సెక్రటరీ ,ఎండి రజాక్ కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ,ఎస్ పితాంబరం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ,జే వెంకటేశ్వర్లు వైస్ ప్రెసిడెంట్ ,కే .నాగభూషణం, ఆల్బర్ట్ ,మండ రమేష్ , గుండేటిశ్రీనివాస్ , వెంకటస్వామి, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

## - ఎంపీఓ వెంకటేశ్వరరావు



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - గోదావరి వరద మూడో ప్రమాద హెచ్చరికకు చేరువుగా ఉండదంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులకు సహకరించాలని పినపాక ఎంపీఓ వెంకటేశ్వర్రావు సూచించారు. టీ కొత్తగూడెం, సింగిరెడ్డిపల్లి, జానంపేట ,రాయి గూడెం, ఎల్లిరెడ్డిపల్లి గ్రామాలలో ఆయన పర్యటించారు. గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. యువత స్వచ్ఛంద సంస్థ సభ్యులు సహకారం అందించాలని కోరారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉన్నట్లు తెలియజేశారు. పునరావాస కేంద్రాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఖమ్మంలో రాష్ట్రస్థాయిలో రాయల చంద్రశేఖర్ సంతాప సభ

## - జిల్లా సహాయ కార్యదర్శి గోపాలరావు, జిల్లా కోశాధికారి సతీష్



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - ఈ నెల 28వ తారీఖున ఖమ్మంలో రాష్ట్ర స్థాయిలో జరుగు బంగ్లాలో అమరుడైన రాయల చంద్రశేఖర్ సంతాప సభకు కార్మిక వర్గం అంత హాజరై జయప్రదం చేయాలని ల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు, జిల్లా కోశాధికారి పెద్దబోయిన సతీష్‌లు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం సంతాప సభ నిర్వహించి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక వర్గ పోరాటాలు దేశ రాజకీయాల వెలుగులో అనేక ఉద్యమాలు నిర్వహించిన రాయల చంద్రశేఖర్ మృతి పార్టీకి కార్మిక వర్గానికి ప్రజానీకారానికి తీరని లోటుని వారన్నారు. వారి కుటుంబం మొత్తం కూడా విప్లవోద్యమంలో నే కడవరకు కొనసాగారని నమ్ముకున్న సిద్ధాంతం కోసం చివరివరకు నిలిచారన్నారు. వారి లేని లోటు పూడ్చలేని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మీ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ, జిల్లా నాయకులు భానోధర్మ, ఐఎఫ్‌టియు నాయకులు రాజశేఖర్, శంకర్, నాగమ్మ, సరళ, శారద, తార, కాంతి, రోజా, మనమ్మ, అమర్‌సింగ్, ముత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జనక్ ప్రసాద్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-**
రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌ని నియమించిన సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆళ్ల మురళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐఎన్టియుసి యూనియన్ నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాస్, డాక్టర్ శంకర్ నాయక్, తోటదేవి ప్రసన్న, జానకి రెడ్డి, ఎర్రం శెట్టి ముత్తయ్య, నాగేంద్ర త్రివేది, రంగారావు, పెద్దబాబు, పూణెం శ్రీనివాస్, రాజశేఖర్, ఐఎన్టియుసి సెంట్రల్ నాయకులు కాంపల్లి సమ్మయ్య, ధర్మపురి, కాంగ్రెస్ నాయకులు చీకటి కార్తీక్, వెంకన్న, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, ఎల్లందు వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, కాలం నాగభూషణం, ఆల్బర్ట్, ఫిట్ కార్యదర్శిలు గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఈ మోహన్ రెడ్డి, ఎండి సత్తార్ పాష, కె నట్రాజ్, శనగరపు కుమార్, డి శంకర్ బాబు, ఎన్.రామారావు, నాగేశ్వరరావు, బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్, బట్టి విక్రమార్క, ఐ.వి.రెడ్డి, ఐఎన్టి యుసి నాయకులు రవిశంకర్,సుదర్శన్, రఫీ, షుద్రక్ బాబు, డి దుర్గాప్రసాద్, దాసి రవీందర్, బింగి గోపాల్, చందులాల్, రవీందర్, మహేశ్వరరావు, కిరణ్ కుమార్, పి.ఆర్.సి రెడ్డి, మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యారంగం అభివృద్ధికి నోచుకోదా??

**-రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం**
**-ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే షాహిద్**



**ఆళ్ళపల్లి సూర్య(మేజర్ న్యూస్)**
శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య( ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండలపరిదిలోని మార్కోడు గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది, అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే షాహిద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని చెప్పి కేవలం 7.3/మాత్రమే, కేటాయించి గత ప్రభుత్వ ఆనవాయితిని కొనసాగించి ఒదన్నారు, విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించకపోతే ప్రభుత్వ విద్య ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయల్లో, ఆశ్రమ పాఠశాలల్లో ,గురుకులాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు సమస్యలతోని విలయతాండవం చేస్తుంటే, కనీసం స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ ప్రస్తావనే ఎత్తకుండా ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానాలు అనుసరించడం సరైనది కాధని, ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ గుండాల మండల కార్యదర్శి గంగాధరి వినయ్ , ఆలపల్లి నాయకులు ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

# కార్మికవర్గ హక్కుల పరిరక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలి

**-నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక లోకం గళంఎత్తాలి**
**-ప్రభుత్వరంగ సంస్థలను బిజెపి కుట్రల నుండి కాపాడుకుందాం**
**-8 గంటల పని హక్కు సాధించింది ఏఐటీయూసీనే,-ఘనంగా ఏఐటీయూసీ పాల్వంచ పట్టణ 2వ మహాసభ**
**-ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కే సాబీర్ పాషా**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**
కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం సంఘటిత అసంఘటిత కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఏఐటీయూసీ పాల్వంచ పట్టణ 2వ మహాసభ నిర్వహించారు. తొలుత రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం అరుణ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ కొట్లాడి సాధించిన 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చాలని కుట్రను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తుంది అని, ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మి ఆదా నీ అంబానీలకు అప్పజెప్పేందుకు తీవ్ర కృషి చేస్తుందని విమర్శించారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక జీవులకు ఏఐటీయూసీ దిక్చూచి వంటిదని, కార్మికులకు ఏ కష్టం వచ్చినా బాసటగా నిలిచే సంఘం ఏఐటీయూసీ అని, కార్మికులు, ఉద్యోగుల హక్కులు, సౌకర్యాలకు స్వాతంత్రానికి పూర్వం నుంచే పోరాడుతోందని, 8 గంటల పనివిధానం, సంక్షేమ చట్టాలను సాధించి పెటింది ఏఐటీయూసీనేనని అన్నారు. ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న చట్టాలని ప్రస్తుత మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుంట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ పరిస్థితిలో ఏఐటీయూసీ నాయకత్వంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జమలయ్య నరటి ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక వర్గానికి అనేక హామీలు గుప్పించిన అధికారంలోకి వచ్చినా కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ కుట్రలను కార్మిక వర్గం ఉద్యమాలతోనే తిప్పికొట్టి సంక్షేమ చట్టాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. నేటి పాలకులు కనీస వేతన చట్టం, పారిశ్రామిక చట్టాలను సవరణ చేయడంతోపాటు సంస్కరణలు పేరుతో ఉద్యోగులను, కార్మికులను తొలగించేందుకు ప్రయత్నిస్తు న్నారన్నారని, ప్రభుత్వాల దుశ్చర్యలను కార్మికువర్గ పోరాటంతో ఎదిరించి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు బండి నాగేశ్వరరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండలం కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్ర రావు, జిల్లా సమితి సభ్యులు వి పద్మజ, భూక్య శ్రీను, ఏఐటీయూసీ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, పోగుల కోటేశ్వరరావు, ఎండ్ యూసుఫ్, సత్తెనపల్లి విజయలక్ష్మి, నరహరి నాగేశ్వరరావు, శెట్టి చేరాలు, అల్లికాంతయ్య, కోరే కృష్ణ, వై వెంకట్రామయ్య, కాసర్ల రామారావు, రాజేష్ బాబు, రామారావు, పొదిలి మంగా, ఎస్ ఏ. రెహమాన్, గౌస్, ఇట్టి వెంకట్రావు, కుర్రు రమేష్, మడుపు ఉపేంద్ర చారి, సత్యనారాయణ, వైయస్ గిరి, భూక్య విజయ్, వేముల శేఖర్, జకరయ్య, ఎస్ కే లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**-జనరల్ సెక్రెటరీగా లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోద రమేష్**





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )-**
సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్టర్ నెంబర్ 1630 / 1982 సర్వసభ్య సమావేశాన్ని శ్రీరాంపూర్ లోని ఎస్సీ, ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ఫిట్ కమిటీ బ్రాంచ్ కమిటీ సెంట్రల్ కమిటీ అసోసియేషన్ సభ్యులు పాల్గొని రాబోయే రోజుల్లో అసోసియేషన్ ను ఎలా ముందుకు తీసుకెళ్లాలి అనే విషయంపై వచ్చిన సభ్యులందరూ తమ అభిప్రాయాలను తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా కార్మికుల సమస్యల పైన యాజమాన్యంతో సమస్యల పరిష్కారానికి నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రెటరీగా గోదావరిఖని చెందిన గంగారపు లింగమూర్తి ని, అదేవి ధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కార్పొరేట్ కొత్తగూడెం ఏరియా చెందిన గోద రమేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి , అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్ లు మాట్లాడుతూ రాబోయే రోజులలో సింగరేణి సంస్థఅభివృద్ధి పథంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులకు అండగా ఉంటూ తమ సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఆర్ ఓ ఆర్ ను ఇంప్లిమెంటేషన్ చేయడంలో కార్మికుల ప్రమోషన్ విషయంలో కార్మికులకు రావలసిన హక్కుల విషయంలో అలాగే అధికారుల నుండి కార్మికుల వరకు ప్రతి ఒక్కరి సమస్యలను మన సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లి మన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. అదేవిధంగా సంస్థ ఇచ్చే సూచనలను పాటిస్తూ అభివృద్ధి పథంలో సింగరేణి ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తూ అలాగే కార్మిక హక్కులను సాధించడంలో వెనకాడ బోమని తెలియజేస్తూ మమ్మల్ని ఎన్నుకున్న అందరికీ పేరుపేరునా కృతజ్ఞతాభివందనలు తెలియజేస్తూ మీ సేవలో సదా ఉంటామని ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

# శిథిలావస్థలో ప్రాథమిక పాఠశాల భవనం

**-ఊడిపడుతున్న పై పెచ్చులు, -భయాందోళనలో విద్యార్థులు**



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
మండలపరిధిలోని మర్కోడు గ్రామ పంచాయితీపరిధిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్తలో ఉండటంతో విద్యార్థులు, వారి తలిదండ్రులు ఎప్పుడుఏ ఆపద సంభవిస్తుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. పాఠశాలభవనంపైకప్పు, ఇప్పటికేపూర్తిగాధ్వంసమైంది, నేటికిఅదేభవనంలో విద్యార్థులు,విద్యనభ్యసిస్తున్నారు. సుమారు డెబ్బై మంది విద్యార్థులున్నారు, కానీ సరైన వసతులు లేక విద్యార్థులు నానా ఇబ్బందులకు గుర తున్నారు. వర్షాకాలం కావడంతో పాఠశాల భవణం శిదిలావస్తలో ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందోననీ విద్యా ర్థులు తల్లిదండ్రులు భయాం దోల నలకు గురౌతున్నారు. గత ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం చెప్పిట్టి, గుత్తేదారులకు అప్ప చెప్పినప్పటికీ నేటికి,భవనం నిర్మాణంలో సంబంధిత గుత్తే దారి నిర్లక్షం కారణంగాపూర్తికాలేదు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు దృష్టి సారించాలని గ్రామ స్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బోనమెత్తిన త్రివేణి



**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్‌న్యూస్** : ఆషాఢ మాసం బోనాల సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఉత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి బోనాలతో శోభాయాత్రను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో అత్యంత ప్రముఖమైన పండుగలో బోనాలు పండుగ విశిష్టమైందని అన్నారు గ్రామ దేవతలను పూజిస్తూ రైతులు సామాన్య ప్రజలు అందరూ కూడా లోక కళ్యాణం కోసం బోనాలను అమ్మవారికి సమర్పించి గ్రామం సమృద్ధిగా ఉండాలని గ్రామ సౌఖ్యము పంటలు విరివిగా పండడానికి పెరగడానికి అమ్మవారిని వేడుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సంస్కృతులు సాంప్రదాయాల విలువలు విద్యార్థిని విద్యార్థులకు తెలపడం ఎంతో ఆవశ్యకమని తెలంగాణ జీవన విధానంలో బోనాలు పండుగ ఒక భాగమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా శ్రీదేవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# రెజోనెన్స్ శ్రీనగర్ లో హెన్నాజోల్ వేడుకలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజోనెన్స్ స్కూల్లో ఆషాఢ మాసం సందర్భంగా హెన్నాజోల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడుతూ ఆషాఢ మాసంలో తెలుగువారందరూ ఎంతో ఇష్టంగా గోరింటాకు పెట్టుకుంటూ కుటుంబ సభ్యులందరితో ఆనందాన్ని పంచుకుంటారు. మెహందీ తెలుగు వారి సంస్కృతి, సాంప్రాదాయల్లో ఒక భాగంగా ఉన్నదంటూ అలాంటి మెహందీని విభిన్న ఆకృతులలో కళాత్మకంగా పెట్టుకొని రంగురంగుల దుస్తులలో వచ్చి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులందరిని అభినందించారు. రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ సంస్కృతి, సాంప్రదాయాలకు వారధిగా ఉంటుందని తెలియజేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యాప్రమాణాలతో కూడిన సాంకేతిక విజ్ఞాపరిజ్ఞానాన్ని ఉన్నతమైన విలువలను భోదిస్తున్నామంటూ తెలియజేస్తూ నూతన ఆవిష్కరణలకు ముఖద్వారంగా రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ నిలుస్తుందని తెలియజేస్తూ మెహంది ప్రత్యేకతను వివరించి ఉత్సాహపరిచారు. ఈ హెన్నాజోల్ వేడుకలకు విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల విలువలను విద్యార్థులలో పెంపొందించుటకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ ఆషాఢ మాసం అనగానే గుర్తుకు వచ్చేది కుటుంబం అంతా కలిసి గొరింటాకు కాళ్ళకు, చేతులకు పెట్టుకుని ముచ్చటగా కనిపిస్తారని, గోరింటాకులో అనేక ఔషధ లక్షణాలు ఉంటాయని తెలియజేసారు. ఈ హెన్నాజోల్ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసారు.

# రైతును అప్పుల కుప్పకు రాజు చేశారు

## - సిద్ధాంత నిబద్ధతకు కట్టుబడి కార్యకర్త లాలయ్య..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి జూలై 27)** తెలంగాణ రాష్ట్రంలోని రైతును రాజు చేస్తామని ఎన్నికల అవసరానికి హామీలు గుప్పించి గద్దెనెక్కిన తర్వాత రైతును అప్పుల కుప్పకు రాజును చేస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పీ. సోమయ్య, పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. ఇటివల ఇంజక్షన్ వికటించి మృతి చెందిన రేపాకుల లాలయ్య సంస్మరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ వ్యవసాయం సబ్సీడీలు తగ్గిపోయి వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు వ్యవసాయం విడిచివేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు మారుతున్న రైతు సమస్యలకు పరిష్కారం లభించటం లేదన్నారు. మాణిక్యారం శాఖ కార్యదర్శిగా అందిరిని మెప్పించి, ఒప్పించి పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన అమరజీవి రేపాకలు లాలయ్య సైతం వ్యవసాయంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని గిట్టుబాటు కాక వాచ్ మెన్‌గా ఉండాల్సి వచ్చిందన్నారు. సీపీఐ(ఎం) కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సిద్ధాంత నిబద్ధతకు కట్టుబడి కార్యకర్త లాలయ్య అని కొనియాడారు. శాఖ కార్యదర్శిగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించటంలోను, పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. అందరితో కలివిడిగా ఉంటూ పార్టీ ప్రత్యార్థులను మెప్పించే సామర్థ్యం లాలయ్య సొంతమన్నారు. లాలయ్య మృతి కుటుంబానికేకాక పార్టీకి తీరని లోటన్నారు. లాలయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుదన్నారు. పోతర్ల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, మండల నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, దాసరి మల్లయ్య, పండగ కొండయ్య, కే. ఉమావతి, కరపటి సీతారాములు, దమ్మాలపాటి ప్రభాకర్, గ్రామ పెద్దలు మేకల వీరన్న, శివలింగం, ఈదర కోటేశ్వరరావు, భూక్యా రంగారావ్, అజ్మీర శోభన్‌నాయక్, రాజు, వీరబాబు, లాలయ్య కుటుంబ సభ్యులు భార్య వీరమ్మ, కూతురు నవ్య తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి సేవా పౌండేషన్ బియ్యం వితరణ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి జూలై 27)** కారేపల్లి మండలం బీక్యాతండాకు చెందిన మృతుడు దారావత్ ప్రశాంత్ కుటుంబానికి సేవా పౌండేషన్ క్వింటా బియ్యం ను శనివారం అందజేసింది. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సూచనలతో స్పందించిన సేవా పౌండేషన్ అధినేత డాక్టర్ గుగులోత్ శంకర్‌నాయక్ బియ్యంను అందజేశారు. గతంలో సేవా పౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రైసైకిల్ అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సపావట్ నాగులు, భూక్యా బాలు, వాంకుడోత్ రవి, కస్నా తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభను జయప్రదం చేయండి

## - పోస్టరావిష్కరణ



**వైరా. సూర్యమేజర్ న్యూస్:** జులై 28న ఆదివారం ఉదయం 10 గంటలకు ఖమ్మం లో ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఈనాడు ఆఫీస్ కు ఎదురుగా జరిగే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభ ను జయప్రదం చేయండని పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి వై పుల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం వైరాలో మాస్ లైన్ కార్యాలయం విక్రమ్ భవన్ లో ప్రెస్ మీట్, పోస్ట్రా విష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి వై పుల్లయ్య మాట్లాడుతూ, 1975 ఎమర్జెన్సీ నాటికి చదువు వదిలేసి విప్లవోద్యమ నిర్మాణం కోసం రాసి జీవితానికి వెళ్ళాడని, సత్తుపల్లి మణుగూరు, అశ్వాపురం ప్రాంతాలలో, అన్నారు. రాయల చంద్రశేఖర్ పార్టీ ఏ బాధ్యతలను ఇచ్చిన ఎలాంటి శషభిషలు లేకుండా అంకితభావంతో భుజాలకె త్తుకున్నాడన్నారు. నిర్బంధకాలంలో సైతం కార్యకర్తలతో సంబంధాలు నేర్పాడని పోలీస్ దాడుల సమయంలో కూడా ఎంతో సాహసంతో ధైర్యంగా వ్యవహరించాడని కార్యకర్తలకు ప్రజలకు ఎంతో అండగా ఉంటూ విశ్వాసాన్ని కలిగించాడని ఆయన అన్నారు . కనుక జులై 28న ఖమ్మంలో ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఉదయం 10 గంటలకు జరిగే సమస్తమైన సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వేలేరుపాడు ప్రాంతంలో ప్రతిఘటన దళాలలో పనిచేశాడని పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కే అర్జున్ రావు, కన్నెగంటి వెంకటి, కన్నెగంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజే అబ్దుల్ కలాంకు ఘననివాళి

**మధిర ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులతో కలిసి శ్రమదానం చేసిన టౌన్ ఎస్ఐ సంధ్య**



**మధిర, సూర్య మేయర్ న్యూస్:** అధికారం సమా జశ్రేయస్సు కు వెచ్చిం చాలనే రాజ్యాంగ స్ఫూర్తికి ఏపీజే అబ్దుల్ కలాం ప్రాణం పోశారని మధిర టౌన్ ఎస్ఐ సంధ్య అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలకు టౌన్ ఎస్ఐ సంధ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండోసారి రాష్ట్రపతి అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించిన గొప్ప వ్యక్తి కలాం అని తెలిపారు. రాష్ట్రపతిగా తన పదవీకాలం ముగిసిన తర్వాత మరుసటి రోజు అధికారిక లాంఛనాలను దరిచేరనీయలేదన్నారు. కలలు కని, వాటిని సహకారం చేసుకోవాలని భారతవనికి దిశనిర్దేశం చేసిన మహనీయుడు కలాం అని వెల్లడించారు. కలాం వర్ధంతిని పురస్కరించుకొని కళాశాల ఆవరణములో పెరిగిన పిచ్చి మొక్కలవిద్యార్థినీ విద్యార్థులతో కలిసి స్వయంగా శ్రమదానం చేసి కళాశాల ఆవరణాన్ని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## అకస్మాత్తుగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి తల్లులను,గర్భిణీలు,బాలింతలను సౌకర్యాల అడిగి తెలుసుకున్న ఎంపీడీవో.ఎం.యర్రయ్య





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** మండల పరిధిలోని మంగాపురం తండాలో ఒకటి రెండు అంగన్వాడి కేంద్రాల్లో అకస్మాత్తుగా సందర్శించిన.ఎంపీడీవో ఎం.యర్ర య్య. అనంతరం సెంటర్లో ఉన్న స్టాక్ ని పరిశీలించారు.ఎలా ఉపయోగిస్తున్నారని టీచర్ ని అడిగి తెలుసుకున్నారు.తల్లులను పిల్లలకు ఫుడ్డు ఎలా ఇస్తున్నారని అడిగి తెలుసు కున్నారు.గర్భిణీలు బాలింతలను అంగన్వాడీలో సౌకర్యాలు గురించి అడిగి తెలుసు కున్నారు.పిల్లలతో సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో. యం.యర్ర య్య మాట్లాడుతూ... అంగన్వాడిలో పిల్లలతో ముచ్చటించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.అంగన్వాడిలో జరుగుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని సంతోషించారు.స్కూల్లో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలను గురించి తల్లులను అడిగిన ప్రశ్నలకు...వారి సమాధానంతో సంతోషించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సర్కిల్ సూపర్వైజర్ పార్వతి,టీచర్స్ అరుణ,సత్యవతి,పద్మా బాయ్,పిల్లల తల్లులు,గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల సిఫారసు మేరకు ఎల్ఓసిల అందజేత



**సూర్య ప్రతినిధి ఖమ్మం** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరావు క్యాంప్ కార్యాలయం నందు అత్యవసర వైద్య సహాయం నిమిత్తం( ఎల్ ఓ సి )తుమ్మల సిఫార్సు మేరకు బాధితులకు శనివారం మంజూరు చేయబడినది. 28వ డివిజన్ కు సంబంధించిన ఇద్దరుకి ఎల్ఓసి చెక్కులను మేయర్ పునుకొల్లు నీరజ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ వెంకన్న,పోకల ఉమామహేశ్వరరావు, అంకాల భద్రం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**- జయప్రదం చేయాలని కోరుతున్న కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి...**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.** .తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం కూసుమంచి మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపగా, ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలందరు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి ప్రజలను కోరారు. ఉదయం 10 గంటలకు కూసుమంచి మండలం పాలేరులో డ్రెయినేజీల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేస్తారని, అనంతరం జుజ్జుల్ రావు పేటలో, తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా గ్రామాల వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తారని. ఈ కార్యక్రమానికి ప్రజలందరు పాల్గొనాలని కోరారు..

# యువజన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికకు నామినేషన్

**- యువజన కాంగ్రెస్ నాయకులు పిడమర్తి రాజేష్.**
**- కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తా.**
**- ప్రతి ఒక్క యువజన కార్యకర్తకు అండగా ఉంటా.**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ విభాగం ఎన్నికల నోటిఫికేషన్ ను జాతీయ యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ ను విడుదల చేసింది. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ అధ్యక్ష పదవికి తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం గ్రామానికి చెందిన యువజన నాయకులు పిడమర్తి రాజేష్ తమ నామినేషను ఆన్లైన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పిడమర్తి రాజేష్ మాట్లాడుతూ.. పాలేరు యువజన కాంగ్రెస్ నాయకుడిగా గెలిపిస్తే పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని ఆయన అన్నాడు. గతంలో తెలంగాణ రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కు సోషల్ మీడియా వేదికగా ఎంతో కృషి చెయ్యడం జరిగిందిని,గత ప్రభుత్వం వైఫల్యాలు ను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రజల ముందు ఉంచడం జరిగిందని..నాడు పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి యొక్క కార్యక్రమం లో పాల్గొనడం జరిగిందన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు, హాత్ సే హాత్ తదితర కార్యక్రమాలలో లో పాల్గొని వాటిని విజయవంతం చేశానని..జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎలక్షన్స్ లో పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రచారం చేసి, గెలిపించడం కొరకు పనిచేయడం జరిగిందన్నారు..నిరంతరం పార్టీ యొక్క గెలుపు మరియు శ్రేయస్సు కొరకు పనిచేసిన నాకు ఈ ఎన్నికల్లో నా గెలుపు కొరకు సహకరించగలరు అని పార్టీ నాయకులకు,యువజన కాంగ్రెస్ మిత్రులను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నాడు..ఆగష్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు జరుగు ఆన్లైన్ ఓటింగ్ లో మెంబర్షిప్ తీసుకోని నా గెలుపు కు సహకరించాలని ఓ ప్రకటన ద్వారా కోరారు.

# వంద పడకల ఆసుపత్రికె ఐదవ రోజు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

**- 29వ తారీఖున తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జరిగే మహ ధర్నాకు భారీగా తరలిరండి.**
**- స్పష్టమైన హామీ ఇవ్వకపోతే. బందులు,రాస్తారోకోలు, వంటావార్పు,సకల జనుల సమ్మె. లాంటి కార్యక్రమాలు చేపడతాం**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంజూరైన వంద పడకల హాస్పటల్ ఇక్కడే కొనసాగించాలని కోరుతూ పనులను ప్రారంభించాలని కోరుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో 5వ రోజు రిలే నిరాహార దీక్షలు ఈనెల 29వ తారీఖున జరిగే మహ ధర్నాకు తరలిరండి అఖిలపక్ష నాయకుల పిలుపు మండల కేంద్రంలో వంద పడకల హాస్పిటల్ ఇక్కడే కొనసాగించాలని పనులను ప్రారంభించాలని కోరుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు ఈ యొక్క దీక్షలు ఉద్దేశించి టిడిపి ఖమ్మం పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు కొండ బాల కరుణాకర్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు తిమ్మిరి హనుమంతరావు సిపిఐ జిల్లా నాయకులు పగిళ్ల వీరభద్రం టిఆర్ఎస్ మండల నాయకుడు గంట కృష్ణ పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ ఈనెల 29వ తారీఖున జరిగే మహాధరణకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పార్టీలకతీతంగా మహా ధర్నా కొచ్చి హాస్పటల్లో రక్షించుకోవాలని వారు పిలుపునిచ్చారు ఈ ధర్నా సందర్భంగా విస్తృతంగా ప్రచారం చేపట్టినట్టు వారు తెలిపారు ఇప్పటికైనా మంత్రి స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో బిఎంపి జిల్లా అధ్యక్షులు మట్టి సిపిఐ ఎంఎల్ ప్రజాబంధు మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు కొమ్ము పుల్లయ్య కొమ్ము పుల్లయ్య నిరుషుల వెంకటేష్ బింగి రమేష్ గుండమల్ల ఉపేందర్ దొడ్ల లింగస్వామి పాల్గొన్నారు దుర్గాప్రసాద్ కొలిచలం స్వామి మద్దినేని శ్రీనివాస్ నేలమర్రి సురేష్ గుగ్గిల అశోక్ తదితరులు పాల్గొన్నారు



# గిరిజన సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి

**-బి హాస్టల్ కు చుట్టూ ప్రహరీ నిర్మించాలి : భూక్యా వీరభద్రం**
**-గిరిజన వసతి గృహాలను సందర్శించిన గిరిజన సంఘం నేతలు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం జిల్లా కేంద్రంలో ఎన్ఎస్పి క్యాంప్ లో ఉన్న గిరిజన విద్యార్థుల సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించి బి హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, డివిజన్ కార్యదర్శి భూక్యా కృష్ణ నాయక్, గిరిజన సంఘం నగర నాయకులు భూక్యా ఉపేందర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శనివారం ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పి క్యాంప్ పరిధిలో సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు మిషన్ భగీరథ ద్వారా అందుతున్న తాగునీరు కలుషితంగా ఉందని వెంటనే గిరిజన శాఖ అధికారులు ఆర్ ఓ, ఆర్, వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తగిన స్థాయిలో గదులలో ఫ్యాను లేవని, వంట మనుషులు తగిన స్థాయిలో నియమించాలని, వెంటనే స్థానిక సమస్యను పరిష్కరించాలని స్థానిక వార్డెన్ హనుమంతరావును కోరారు, ఆగస్టు 9న గిరిజన భవన్ లో జరిగే ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం ను కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు అనంతరం గిరిజన సంఘం హాస్టల్ కమిటీని ఏర్పాటు చేశారు, అధ్యక్ష కార్యదర్శులుగా మాలోత్ శ్యామ్ , భూక్యా గాంధీలను ఎనుకున్నారు, కార్యక్రమంలో విద్యార్థులు భూక్యా గాంధీ నాయక్, మాలోత్ శ్యామ్, కారం ప్రశాంత్, పాల్ ప్రకాష్ ఎం శ్రీను ఇస్లావత్ వెంకటేష్, బారిన వెంకట్, ధరావత్ మోహన్, భూక్యా హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**- కూసుమంచిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**



**ఖమ్మం సూర్య, బ్యూరో:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కూసుమంచి మండలం పాలేరులో డ్రెయినేజీల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. అనంతరం జుజ్జుల్ రావు పేటలో, తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా గ్రామాల వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూడా మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ..
మధ్యాహ్నం 12:30 గంటలకు కూసుమంచి లోని క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తారని తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగే సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభ కు , ఎస్ ఆర్ కన్వెన్షన్ లో జరిగే శేషు కుమార్ సంవత్సరీకానికి మంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా సాయంత్రం 5:30 గంటలకు చింతకాని మండలం జగన్నాధపురంలో కోలేటి సూర్య ప్రకాష్ రావు కుటుంబాన్ని పరామర్శిస్తారని తెలిపారు. సాయంత్రం 6:30 గంటలకు ఖమ్మంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద ఖలీల్ తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. మంత్రి పాల్గొనే ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## పాఠశాలల క్రీడల సన్నాహక సమావేశం



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :–** పాఠశాలల క్రీడల్లో భాగంగా ఖమ్మం జిల్లా డీఈవో సోమశేఖర్ శర్మ ఆదేశాల మేరకు శనివారం ఎర్రుపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్య అధికారి ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే పాఠశాలల క్రీడలు బాల, బాలికులకు మండల స్థాయిలో ఆగస్టు నెలలో తేదీలు ఖరారు చేసుకుని కబడ్డీ,ఖో –ఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహించాలని అన్నారు. వేదిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎరుపాలెం లో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జోనల్,జిల్లా స్థాయిలో క్రీడాకారులు ప్రతిభ కనబరిచే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులు హార్డ్ వర్క్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు, క్రీడల చేయూత సభ్యులు దండెం సత్యనారాయణ రెడ్డి , వ్యాయామ ఉపాధ్యాయులు. యం.జమలయ్య,ఎన్. సాంబశివారెడ్డి,జి సత్యనారాయణ రెడ్డి,యం. నాగేశ్వరరావు,షేక్ అజీమ్, త్రిపుర,రవికుమార్,జహీరా పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు పోస్టల్ భీమా సౌకర్యం



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కారి ్మకులకు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పోస్టల్ భీమా సౌక ర్యం కల్పించారు. బోనకల్ గ్రామ పంచాయతీల విధులు నిర్వర్తించిన పంచాయతీ కార్మికుడు మరీదు లక్ష్మణ్ ఇటీవల మృతి చెందాడు. మరీదు లక్ష్మణ్ కు ఎటువంటి భీమా లేదని పంచాయతీ కార్మికులందరూ శుక్రవారం మండల పరిదీంతో వారందరికీ పోస్టల్ భీమా సౌకర్యం కలిగింది. ఎంపీఓ వ్యాకరణం సుబ్రహ్మణ్య శాస్త్రి, బోనకల్ పంచాయతీ కార్యదర్శి దామల్ల కిరణ్ లకు పంచాయతీ కార్మికులకు పోస్టల్ బీమా సౌకర్యం కల్పించడం పట్ల మండల పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు మరీదు పుల్లయ్య, ఉపాధ్యక్షులు అంతోటి రమేష్, పంచాయతీ కార్మికులు శనివారం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆప్తునికి అంతిమ వీడ్కోలు పలికిన తుమ్మల

**- హుటాహుటిన అసెంబ్లీ టూ బిల్లుపాడు**
**- పార్ధీవదేహాన్ని చూసి కన్నీరు కార్చిన మంత్రి**
**- భారీగా తరలివచ్చిన అభిమానులు**





**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:–** విగతజీవిగా ఉన్న తన ఆప్తమిత్రుడి పార్ధీవాదేహాన్ని చూసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కన్నీరుమున్నీరుగా విలపించాడు. ఇదే చివరి చూపు అని,ఇక చూసే అవకాశం లేనందున మంత్రి కళ్ల వెంట నీళ్లు ఆగలేదు. తన మిత్రుడిని కోల్పోయానని విషయం తెలుసుకున్న మంత్రి అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నప్పటికీ స్నేహం కోసం హుటాహుటినా హైదరాబాదు నుండి తరలివచ్చారు. ఈ ఘటన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల ఆయనను చూసేందుకు అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పటికీ హుటాహుటిన మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి మంత్రి పూలమాలలు వేసి కంటతడి పెట్టారు. కుటుంబ సభ్యులకు భుజం తట్టి ధైర్యం కల్పించారు. అనంతరం జక్కంపూడి కృష్ణమూర్తి అంతిమయాత్రలో మంత్రి పాల్గొన్నారు. కృష్ణమూర్తి మృతదేహాన్ని చూసేందుకు తల్లాడ మండలంతో పాటు జిల్లా నుండి వివిధ ప్రాంతాల నాయకులు భారీగా తరలివచ్చారు. స్థానిక ప్రజలతోపాటు వివిధ గ్రామాల నుండి ఆయన అభిమానులు కడసారి చూసేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# అబ్దుల్ కలామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**-భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–** భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతిని శనివారం పిండిప్రోలు ప్రభుత్వ కళాశాలలో ఘనంగా నిర్వహించారు ఎన్ఎస్ఎస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ డిపిఓ ఎన్. శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఎన్ఎస్ఎస్ డిపిఓ ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నతనం నుంచి కష్టపడటంతో మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ప్రసిద్ధి చెందారని కొనియాడారు. 1998వ సంవత్సరంలో ఫ్రోఖ్రాన్-2 అణుపరీక్షల్లో అబ్దుల్ కలాం ముఖ్యపాత్ర పోషించారని, క్షిపణి ప్రాజెక్టుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికి మరిచిపోలేనివని పేర్కొన్నారు. అబ్దుల్ కలాం సేవలకు గుర్తింపుగా భారతదేశ అత్యున్నత పురస్కారాలైన పద్మభూషణ్, పద్మవిభూషణ్, భారతరత్న పురస్కారాలు లభించాయన్నారు. అనంతరం అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ డిపిఓ ఎన్ శ్రీనివాసరావుకు శాలువాకప్పి సత్కరించారు. అనంతరం కళాశాల ఆవరణంలో విద్యార్థులతో, కళాశాల సిబ్బందితో కలిసి వన మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి మొక్కలు నాటారు. కళాశాల అధ్యాపకులు ఎం శ్రీనివాసరావు ఎన్ ఎస్ ఎస్ పి ఓ బి రామయ్య పి నారాయణ రావు కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ తెలంగాణ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం







ఖమ్మం పట్టణంలోని మినర్వ గ్రాండ్ బ్రాంకెట్ హాల్ నందు నిర్వహించబడినది. ఈ సమావేశాన్ని ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు జ్యోతి ప్రజ్వలన చేసి అయ్యప్ప పూజ నిర్వహించి సమావేశాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుల్లం రాజు మాట్లాడుతూ నవంబర్ నెలలో శబరిమల తంత్రి స్వామి మరియు మెయిల్ శాంతుల ద్వారా ఖమ్మం నగరంలో మహా పడిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. మేయర్ నీరజ గారు మాట్లాడుతూ అయ్యప్ప పూజకు కావలసిన అన్ని ఏర్పాట్లకు నగరపాలక సంస్థల ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ఏబీఏపీ జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాసు మాట్లాడుతూ శబరిమల యాత్ర భక్తుల సహాయార్థం ఎరిమేలి నుంచి పంబ వెళ్లేదారిలో శివంకు దగ్గరలో నారాయణతోడు ప్రాంతంలో అన్నదాన మందిరం నిర్మాణం చేసి శబరిమల దేవాలయం తెరిచిన ప్రతిరోజు ఇక్కడ అన్నదానం నిర్వహించబడుతుందని తెలియజేస్తూ దీనికి తోడుగా 18 అడుగుల ఎత్తు అయ్యప్ప స్వామి విగ్రహం ప్రతిష్టించబడుతుందని నిత్యం ఇక్కడ మేల్ శాంతి ద్వారా పూజాక్రతవులు నిర్వహించబడతాయని తెలిపారు. ఏబీఏపీ నూతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా పుల్లం రాజుగారు కార్యదర్శిగా కర్క సిద్దు కోశాధికారిగా మండా శ్రీనివాస్ లతోపాటు 21 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా కె అయ్యప్ప దాస్(కేరళ) అబ్జర్వర్ గా సి మనోహర్ (తమిళనాడు) వ్యవహరించారు ఈ సందర్భంగా బెతి తిరుమలరావు మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలు పూర్తి సహాయ సహకారాలు అందించిన కార్యవర్గ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ,కేరళ, అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, హాజరైనారు మరియు తదితరులు పాలుపంచుకున్నారు భక్తులు

# జక్కంపూడి కి నివాళులర్పించిన "పోతినేని"



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:–** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జక్కంపూడి కృష్ణమూర్తి శనివారం తెల్లవారుజామున మరణించిన విషయం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ జక్కంపూడి కృష్ణమూర్తి మరణం ఖమ్మం జిల్లాకు తీరని లోటని అన్నారు. ఆయన వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య వీరభద్రం,మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు,నల్లమోతు మోహన్ రావు,కళ్యాణపు కృష్ణయ్య,పులి కృష్ణయ్య,పులి వెంకట నరసయ్య,ముచ్చింతల చెన్నయ్య,గుంటుపల్లి వెంకటయ్య,మన్నేపల్లి రామారావు, పేరసాని వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కై ధర్నా




**కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(జులై27):** పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనమును వడ్డించే సమస్యల పరిష్కారం కై కల్లూరు లోని మండల వనరుల కేంద్రం ముందు కార్మికులు శనివారం ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నా సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన పదివేల వేతనం చెల్లించే విధంగా జీవో విడుదల చేసి వంట కార్మికులకు న్యాయం చేయవలసిందిగా, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరాచేయాలని, మెనూ చార్జీలు 25 రూపాయలకు పెంచాలని ,గ్యాస్, వంట సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలని, రాగిజావ , అల్పాహారము పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే విడుదల చేయాలని, ఈనెల 31వ తేదీన మధ్యాహ్న భోజనం వంటలు చేయకుండా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు, మధ్యాహ్న భోజన కార్మికులు పాగా సత్యవతి, రమాదేవి, అప్పమ్మ పుల్లమ్మ, అనసూర్య ధనమ్మ ,అలివేలు, మారెమ్మ, వెంకట్రావమ్మ, ఈశ్వరమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# జక్కంపుడి మరణం బాధాకరం:-సండ్ర



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:** –బిల్లుపాడు గ్రామానికి సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి మరణించడం బాధాకర విషయమని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. జక్కంపూడి కృష్ణమూర్తి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనతోపాటు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మండల రైతు సమన్వయ సమితి సభ్యులు దుగ్గిదేవర వెంకటలాల్,మువ్వ మురళీ,జక్కంపూడి వీరభద్రరావు,సతీష్,దేవేల బాబు,రామాప్పరావు తదితరులున్నారు.

# ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శనివారం బోనకల్ మండల కేంద్రంలోని ఖమ్మం బస్టాండ్ సెంటర్ లో ఆటో డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోనే జీవనోపాధిగా భావిస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న తమకు మహిళలు ఆటోలో ప్రయాణించ పోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఆటో డ్రైవర్ల అందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో డ్రైవర్లు అనారోగ్యంతో చనిపోతే రూ. 5 లక్షలు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ. 10 లక్షలు ఉచిత ఇన్సూరెన్స్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల కార్మిక సంఘం అధ్యక్షులు మంద యాదగిరి, ఉపాధ్యక్షుడు ఏ నరేష్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్, నాయకులు రమేష్, సుధాకర్, వై ప్రభాకర్, ఎస్ ప్రభాకర్, రాము, ఆదినారాయణ, పున్నయ్య, రాంబాబు, మస్తాన్, జాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఒలింపిక్ క్రీడలు ప్రపంచంలోనే అన్ని జాతుల ఐక్యతను సూచిస్తాయి

## - సూర్యనారాయణ

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–** ప్రపంచంలోని అన్ని దేశాలు పాల్గొనే అతిపెద్ద క్రీడా సమరం ప్యారిస్ ఒలంపిక్స్ 2024 జూలై 27 శనివారం ప్యారిస్ లో ప్రారంభమైన సందర్భంగా మీనవోలు లోని శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ బి సూర్యనారాయణ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో ముందుగా ఒలింపిక్ జ్యోతి వెలిగించి ప్రదర్శన చేశారు. వివిధ దేశాలు పాల్గొనే క్రీడల పేర్ల తో కూడిన ప్లకార్డులను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా ప్రపంచ మంతా ఒక్కటే అనే స్ఫూర్తి పొందుతుందని పేర్కొన్నారు. ఒలింపిక్ క్రీడల చిహ్నమైన 5 రింగులు కూడా ప్రపంచంలోనే అన్ని జాతుల ఐక్యతను సూచిస్తాయని అన్నారు. భారత క్రీడాకారులుఎక్కువ పతకాలు సాధించాలని ఆశించారు. ఈ కార్య క్రమంలో శ్రీ భాస్కర స్కూల్ డైరెక్టర్ శ్రీ బి వెంకటేశ్వర రావు,ప్రిన్సిపాల్ బి శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## -ఎంపీడీఓ యం.యర్రయ్య



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య సూచించారు. మండలం లోని మంగాపురంతండా లో శనివారం అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. బాలామృతం గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్రాలలో అందించే సేవలు గురించి ఆరా తీశారు. అనంతరం పాఠశాలలో జరిగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు శర వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు,బాలింతలకు అందించే పౌష్టికాహారం ను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపిక,ఐసీడీఎస్ సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడీ టీచర్స్ అరుణ, సత్యవతి, పద్మాబాయి పాలోన్నారు.

# జంతర్ మంతర్ ధర్నా దీక్షను విజయవంతం చేయండి.. కొప్పుల రామారావు



**కొణిజర్ల సూర్య( మేజర్ న్యూస్).**.ఎబిసిడి వర్గీకరణ కు వ్యతిరేకంగా ఆగస్టు 8,9,10 తేదీలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఏర్పాటు చేస్తున్న ధర్నా దీక్ష కార్యక్రమాన్నికి పాల్గొని విజయవంతం చేయాలని మాల మాహనాడు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల .రామారావు సంఘ సబ్యులకు పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగే ధర్న్ దీక్ష విజయవంతం కోరుతూ మండలంలో పలుగ్రామాలలో సమావే శాలను శనివారం నిర్వహిం చారు. కొణిజర్ల ,గోపవరం,దిద్దాపుడి ,గుబ్బ గుర్తి, అంజనపురం ,సింగరాయు పాలెం,లక్ష్మీపు రం గ్రామా లలో ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాలకులు రాజక య లబ్ధి కోసం ఎస్సి కులాన్ని ఉపకులాలుగా ఏ బి సి డి అంటూ వర్గీకరణ గ విభజించుటకు ప్రయత్నిస్తున్నారని దానిని ప్రతిఘ టించాలని అన్నారు. మన రిజర్వేషన్లు 15శాతం నుండి 30 శాతం వరకు పెం చేవిధంగా,హక్కులను కాపాడుకోవడం పోరాడి మన ఐక్యతను మన హౌనిత్యాన్ని చాటి చెప్పేవిధంగా బారి సంఖ్యలో మాల సోదరులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశంలో నాయకులు ఎం సురేష్,డేవిడ్ నాగరాజు, నరసింహారావు అబ్రహం, సురేష్ ,ప్రసాద్ తదితర మండల గ్రామ ముఖ్య నాయకులు ఉన్నారు.

# విద్యార్థులచే తెలంగాణ సంప్రదాయాలతో బోనాల సంబరాలు








**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–** తెలంగాణ సాంప్రదాయాలను కొనసాగిం చే భాగంలో ఎర్రుపాలెం శ్రీ వెంకటేశ్వర అకాడమి ఆధ్వర్యంలో ప్రజ్ఞ విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థులచే తెలంగాణ బోనాల సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రమైన ఎర్రుపాలెం గ్రామంలో విద్యార్థులు నృత్యాలతో కోలాటాలతో పోతురాజు వేషధారణలతో బాలికలు అమ్మవారి బోనాలను ఎత్తి పురవీధుల వెంట ఊరేగింపుగా ముత్యాలమ్మ తల్లి వద్ద బోనాలను చెల్లించారు. తెలంగాణ సాంప్రదాయాల గురించి అమ్మవారికి బోనాల చెల్లించే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి అకాడమీ చైర్మన్ మిర్యాల శ్యాంప్రసాద్,కరస్పాండెంట్ ఎర్రబోలు నాగేశ్వరరావు, తొండపు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయండి...మల్లిఖార్జున్

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** భారతీయ జనతా పార్టీకి వీర సైనికులున్నారని నరేంద్రమోడీ నాయకత్వంలో ఏర్పడ్డ కేంద్రప్రభుత్వ ప్రవేశ పెట్టిన బడ్జెట్ అందరికి ఆమోదంగా ఉందని ప్రజల్లోకి తీసుకపోయు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండలకమిటి సమావేశంలో పలువురు విజ్ఞప్తిచేశారు. ఆపార్టీ మండలాధ్యక్షులు తుప్పతి. మల్లిఖార్జున్ రావు అధ్యక్షతన మండల కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి బండారు. నరేష్,వైరా నియోజకవర్గ ఇంచార్జి నెల్లూరి. కొటేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ గత సమత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు శాతం బాగా పెరిగిందని,పారమెంట్ ఎన్నికల్లో 17కి 14సీట్లు వస్తాయన్న కాంగ్రెస్ పార్టీనాయకులు 8 సీట్లతో సర్దుకుపోవాల్సిన పరిస్థితిన్నారు. 8మంది బిజెపి అబ్యర్థుల గెలుపును జీర్ణించుకోలేని కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రజలంతా బినేపి వైపు చూస్తున్నారని గుర్తు చేస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో తుప్పతి. నరేష్, నోముల. జనార్దన్,జోగు. వీరభద్రం,తదితరులు పాల్గొన్నారు.

